దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 220 | ది. 7-11-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 220 | Date : 7-11-2025 | Friday | Pages : 8 | Rs.1/- |


## ప్రధాని మోదీని కలిసిన టీమ్ఇండియా మహిళా ఛాంపియన్లు



**దిల్లీ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** వన్డే ప్రపంచకప్ గెలిచిన టీమ్ఇండియా మహిళా జట్టు సభ్యులకు ప్రధాని నరేంద్ర మోదీ తన నివాసంలో ఆతిథ్యం ఇచ్చారు. జట్టు సభ్యులను అభినందించారు. వరుసగా మూడు ఓటముల తర్వాత టీమ్ఇండియా అద్భుతమైన పునరాగమనం చేసిందని ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు.


# వన్ విజన్-వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానం

## డేటా ఆధారిత పాలనాపై సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ప్రభుత్వం అందించే పౌర సేవలకు రేటింగ్ లు ఇస్తాం
- ఆన్‌లైన్ సేవల ద్వారా కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పిద్దాం
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం
- టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించొచ్చు
- ఫైళ్ల క్లియరెన్సులో జాప్యం చేయొద్దు



**అమరావతి,నవంబర్ 6 (వార్తాప్రభ) :** వన్ విజన్-వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానమని.. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో డేటా ఆధారిత పాలనపై ముఖ్యమంత్రి నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. డేటా ఆధారంగా పాలన ఏ విధంగా చేపట్టాలి..? సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు...? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి... అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిం ది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దు తూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు న్నాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



**సమాచార సేకరణ-క్రోడీకరణతో మెరుగైన సేవలు..** "ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించాం. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు డేటా లేక్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే విశ్లేషించి... తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ముందుగా అంచనాలు వేయడం...దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం...తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం అనేది టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోంది. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధుల వ్యయం సమర్థంగా జరగాలి. ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. అయితే ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్థంగా వినియోగించాలి. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలి. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నప్పుడు మళ్లీ ప్రజల్ని కార్యాలయాలకు రప్పించటం ఎందుకన్నది ఆలోచించాలి. దేవాదాయశాఖ అందిస్తున్న సేవల విషయంలో భక్తులు అంతా క్షేత్రస్థాయికి వస్తారు. రెవెన్యూ సహా ఇతర శాఖల సేవలు వీలైనన్ని ఆన్ లైన్ లేదా, వాట్సప్ గవర్నెన్సు ద్వారానే అందాలి. ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు. అన్ని జిల్లాల్లో ఆర్టీజీఎస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయి. ఏఐ సాయంతో పాత సమాచారాన్ని, ప్రస్తుతం ఉత్పన్నం అయ్యే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకోవాలి. ప్రజలకు అందే ప్రతీ సేవలోనూ ప్రమాణాల్ని నెలకొల్పాల్సి ఉంది. అలాగే ప్రజల నుంచి అందే ఫిర్యాదుల విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నా. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు సరిగ్గా వ్యవహరించాలి. ఆర్థికేతర, చట్టపరమైన ఫిర్యాదుల విషయంలో ఆలస్యం జరగటం సరికాదు. ఈ పరిస్థితి మారాలి. అలాగే జరుగుతున్న పరిణామాలు ఆధారంగా ఎప్పటికప్పుడు అలెర్ట్ అవ్వాలి... జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు... వాటికి గల కారణాలను విశ్లేషించి... భవిష్యత్తులో అలాంటివి జరగ్గకుండా చూసుకోవాలి. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయి. కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉంది. ఆ మేరకు ప్రామాణికాలు రూపొందించుకుని అటువంటి తప్పిదాలు మళ్లీ జరగ్గకుండా చూసుకోవాలి. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఘటనలు జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది."అని సీఎం అన్నారు.

**పారదర్శకత పాటించాలి... ప్రజలకు వాస్తవాలు చెప్పాలి..** "గత పాలకుల వల్ల 22ఏ లాంటి వివాదాలు పెద్ద ఎత్తున తలెత్తాయి. రికార్డులు కూడా తారుమారు చేశారు. వాటిని పరిష్కరించే విషయంలో యంత్రాంగం అత్యంత బాధ్యతగా వ్యవహరించాలి. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ గత ప్రభుత్వంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయి. వాటన్నిటినీ సరిచేస్తుంటే మళ్లీ మనపై ఆరోపణలు గుప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి అపోహల నుంచి ప్రజలకు అవగాహన కల్పించి వాస్తవాలు

## ఈనెల 21న తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- 20న తిరుచానూరు అమ్మవారి దర్శనం, ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



**తిరుపతి,నవంబర్ 6 (వార్తాప్రభ) :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోను న్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుప తికి రానున్నారు. పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు ముమ్మరం : సిఎస్ విజయానంద్



**అమరావతి,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దేందుకు శరవేగంగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు మొదటి సమావేశం గురువారం ఎపి సచివాలయంలో జరిగింది. ఈసమావేశంలో ఎపిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అందుకు సంబంధించి చేపట్టిన ప్రాజెక్టులు తదితర అంశాలపై ఈఅడ్వయిజరీ కమిటీ చర్చించింది.ముఖ్యంగా 2030 నాటికి ఎపిని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో భారతదేశంలో అగ్రగామిని చేయాలనే లక్ష్యంతో ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను ప్రకటించడం తోపాటు ప్రత్యేకంగా ఒక అడ్వయిజరీ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.2027 నాటికి 2 గిగావాట్ ఎలెక్ట్రోలైజర్ తయారీ సామర్థ్యం ఏర్పర్చడం,2029 నాటికి సుమారు 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గీన్ హైడ్రోజన్" ఉత్పత్తి లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సభ్యులు మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు చైర్మన్ డా.వికె సరస్వత్ మాట్లాడుతూ ఎపి బయోమాస్ విషయంలో దేశంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు.గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి బయోమాస్ ఎంతో ఉపయోగపడుతుందని తద్వారా రైతుల ఆదాయం పెరగడం తోపాటు ఉపాది అవకాశాలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.గ్రీన్ హైడ్రోజన్ ను స్థానికంగా గల స్టీల్ ప్లాంటు్లు,ఎరువుల తయారీ పరిశ్రమలు,ఓడరేవులు పెద్దఎత్తున వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.గ్రీన్ హైడ్రోజన్ వినియోగించే పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం కూడా నేషనల్ హైడ్రోజన్ మిషన్ కింద తగిన ప్రోత్సాహకాలను అందించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఎపి గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ అడ్వయిజరీ బోర్డు కో చైర్మన్ కె.విజయానంద్ మాట్లాడుతూ ఎపిని గ్రీన్ హైడ్రోజన్ హబ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ డిక్లరేషన్ ను చేయడం జరిగిందని తెలిపారు.ఎపిలో సోలార్,విండ్,పంప్డ్ ఎనర్జీ స్టోరేజికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని వివరించారు.అదే విధంగా 974 కి.మీల సుదూర సముద్రతీరాన్ని కలిగి ఉండడం కూడా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఒక మంచి అవకాశంగా పేర్కొన్నారు.ఇప్పటికే కర్నూల్ లో ఒక గిగావాట్ సామర్థ్యంతో కూడిన పంప్డ్ స్టోరేజి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ద్వారా విశాఖపట్నం సమీపంలోని


**IN THE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
I.A. No.13 of 2025
IN
O.S. No.200 of 2016
Between :
Bhupathi Lakshmi and 2 others
-------Petitioners / Plaintiffs
And
1. Bhupathi Govinda Rao, S/o. Late. Simhachalam, Hindu, aged about 45 years, employee and Properties, R/o. Door No.8-29/1-25, Hill Area, Relli Street, Wynchipet, Vijayawada-1.
2. Smt. Bangaru Venkata Ratna Kumari, W/o. Appa Rao, Hindu, aged about 43 years, employee, R/o. Door No. 8-29/1-10, Wynchipet, Vijayawada-1.
3. Bhupathi Appa Rao, S/o, Late. Venkanna, Hindu, aged about 58 years, employee, R/o. Door No.8-29/1-25, Hill Area, Relli Street, Wynchipet, Vijayawada`1
-------Respondents / Defendants

పై నెంబరు పిటిషన్ లో 1వ, 2వ, 3వ రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది . 14-11-2025 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని. లకుపై కోర్టు వారి యె దుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియ చేయడమైనది.

**V.SRINIVASA RAO,**
A.P. No.748/1988,
**G.DAIVA PRASAD,**
Advocates
Ph: 9347163657


# దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం..

- ఆ స్థాయిని నిలిపే బాధ్యత మీదే....
- అతిపెద్ద ప్రొబెషనరీ డిఎస్పీల బ్యాచ్ తో డిజిపి బి. శివధర్ రెడ్డి ఐపిఎస్



**హైదరాబాద్,నవంబర్ 6 (వార్తాప్రభ) :** దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ ప్రథమ స్థానంలో ఉందని ఆ స్థాయిని నిలుపుకోవలసిన బాధ్యత ప్రొబెషనరీ డిఎస్పీల పైన కూడా ఉందని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి అన్నారు. ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో గురువారం నాడు జరిగిన ప్రొబెషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ల శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి డిజిపి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్ ,టీజీ సీఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, పోలీస్ కమిషనర్లు వి. సి .సజ్జనార్ (హైదరాబాద్), సుధీర్ బాబు(రాచకొండ), అవినాష్ మహంతి(సైబరాబాద్) తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో ప్రొబెషనరీ డిఎస్పీలనుఉద్దేశించి డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గురువారం నాడు ప్రసంగించారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ పోలీస్ కుటుంబంలోకి అడుగుపెడుతున్న 112 మంది ప్రొబెషనరీ డిఎస్పి లతొ కూడుకున్న అతి పెద్ద బ్యాచ్ ఇదేనని వెల్లడించారు. రానున్న పది నెలల శిక్షణ కాలం మీ నాయకత్వ పయనానికి అకాడమీ పునాది వేస్తుందని, ఈ అకాడమీ వాతావరణం మీలో క్రమశిక్షణ, సమయపాలన, దృక్పథంలో మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. డిజిపి మాట్లాడుతూ....పోలీస్ అధికారి కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా దాని ఆత్మను అర్థం చేసుకోవాలని, నిష్పాక్షికత, ఓర్పు, సహానుభూతి వంటి విలువలే ఒక అధికారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ప్రజలు మిమ్మల్ని అధికారులుగా కాదు న్యాయ ప్రతినిధులుగా చూస్తారని చెప్పారు. శిక్షణ కఠినమైనదే అయినా ప్రతి క్రమశిక్షణా చర్యలో ఒక అర్థం ఉందని, డ్రిల్, వ్యాయామం, సమిష్టి కృషి ఇవన్నీ మీలో ఆత్మనిగ్రహం పెంచుతాయని ప్రొబెషనరీ డిఎస్పి లకు వివరించారు. క్రమశిక్షణ అంటే శిక్ష కాదు, సంసిద్ధత అని స్పష్టం చేశారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, సీఐ సెల్, టిజీసీఎస్బీ, ఈగిల్ వంటి ప్రత్యేక సంస్థల ద్వారా తెలంగాణ పోలీస్ ఆధునిక పోలీసింగ్‌లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, కమాండ్ కంట్రోల్ సెంటర్, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలకు నిదర్శనాలని తెలిపారు. ఈ బ్యాచ్‌లో 38 మంది మహిళా అధికారులు ఉండటం గర్వకారణమని, తెలంగాణ పోలీస్ భవిష్యత్తు మీరే అని అన్నారు. గౌరవం, సమానత్వం ఇక్కడి నుంచే ప్రారంభమవ్వాలని సూచించారు.నాయకత్వం అధికారంతో ప్రారంభమవదని, మీ ప్రవర్తన, నిజాయితీ, సహానుభూతి, సహచరుల పట్ల సానుకూలత ు ఇవే నిజమైన నాయకత్వ లక్షణాలని అన్నారు. ఇతరులను నడిపించాలంటే ముందుగా సేవ నేర్చుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రజలు తమ పోలీసులపై అపార విశ్వాసం కలిగి ఉన్నారని, ఆ విశ్వాసం మనం సంపాదించుకున్నదని, 'సేవతో గౌరవం పొందడం' మన నినాదమని తెలిపారు. యూనిఫాం ధరించే ప్రతి సారి ఆ విలువలు మీ ప్రవర్తనలో ప్రతిఫలించాలన్నారు. ప్రొబెషనరీ అధికారులకు మూడు ప్రాథమిక విలువలను పాటించాలని సూచించారు ు నిజాయితీ, సహానుభూతి, వృత్తి నైపుణ్యత. ఎవరూ చూడని వేళల్లో కూడా సత్యనిష్ఠగా ఉండాలని, పౌరుడి భావనను అర్థం చేసుకోవాలని, పనిలో ప్రావీణ్యం సాధించాలని తెలిపారు.పోలీస్ అధికారికి నిజమైన అధికారం యూనిఫాం మీద ఉన్న నక్షత్రాల వల్ల రాదనీ,ప్రజల కళ్లలో కనిపించే విశ్వాసం వల్ల వస్తుందని చెప్పారు. భద్రత, గౌరవం, న్యాయం, వృత్తి నైపుణ్యతకు ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు.

# నా కూతుళ్లు పంపిన జీతమా..

### -పరిహారం తీసుకుంటూ గుండెపగిలేలా ఏడ్చేసిన తండ్రి



**తాండూరు, నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఇటీవల జరిగిన చేవెళ్ల బస్సు ప్రమాదం 19 కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో తాండూరుకు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కూతుళ్లు కన్నుమూయడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. చేతికివచ్చిన ముగ్గురు బిడ్డలను కోల్పోయిన తండ్రిని ఓదార్చడం ఎవ్వరి వల్ల కావడంలేదు. తాజాగా ఎల్లయ్య గౌడ్‌కు ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.7 లక్షల చొప్పున రూ.21 లక్షల చెక్కును ప్రభుత్వం అందించింది. అయితే ఆ పరిహారం తీసుకుంటూ తండ్రి గుండెపగిలేలా ఏడ్చేశాడు. తన రెండో కూతురు ఉద్యోగం చేస్తూ నెలకు రూ.60వేలు సంపాదించేదని చెప్పారు. ఇప్పుడు తన ముగ్గురు కూతుళ్లు కలిసి పంపిన జీతమా? అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు. దీంతో ఆ తండ్రి బాధ చూసి పక్కన ఉన్నవాళ్లు సైతం కన్నీళు పెట్టుకున్నారు. ఇదిలా ఉంటే ముగ్గురు యువతుల్లో ఇద్దరు సాయి ప్రియ, నందిని కోఠి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో చదువుతున్నారు. మరో యువతి తనూష ఎంబీఏ చేస్తూ ఉద్యోగం చేస్తున్నట్టు తెలుస్తోంది. కాలేజీకి ఆలస్యం అవుతుందనే ముగ్గురూ ఆ బస్సుకు వెళ్లినట్టు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

# విశాఖ వేదికగా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఎంఎస్ఎంఈ సదస్సు

### -ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎగుమతుల రంగంలో కొత్త యుగానికి శ్రీకారం




**అమరావతి/విశాఖపట్నం, నవంబర్ 6 (వార్తాప్రభ) :**ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రధాన ఎగుమతి కేంద్రంగా అవతరించేందుకు సిద్ధమవుతోంది. ఈ లక్ష్యంతో నవంబర్ 9-10 తేదీలలో విశాఖపట్నంలోని ఫెయిర్‌ఫీల్డ్ బై మారియట్ హోటల్‌లో గ్లోబల్ ఎంఎస్ఎంఈ ఎగుమతి అభివృద్ధి సదస్సు జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్ ను ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ సహకారంతో నిర్వహిస్తోంది.

**విశాఖలో గ్లోబల్ కొనుగోలుదారుల సమాగమం..**రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో రష్యా, శ్రీలంక, హంగేరీ, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రియా, జపాన్, న్యూజిలాండ్, ఈజిప్ట్, బహ్రెయిన్, నేపాల్, జింబాబ్వే, ఘనా, టాంజానియా, ఉగాండా, టోగో, కెన్యా వంటి 16 దేశాలకు చెందిన 34 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొననున్నారు. వీరు ఆటోమొబైల్ భాగాలు, ఫుడ్ అండ్ బేవరేజెస్, ఎలక్ట్రానిక్స్, శానిటరీవేర్, వ్యవసాయ యంత్రాలు, ఐటీ సర్వీసులు, ఔషధాలు, మెడికల్ డివైసెస్, టెక్స్టైల్స్, అప్పారెల్స్ వంటి విభిన్న రంగాల్లో వ్యాపార అవకాశాలు పరిశీలించనున్నారు. ఈ కార్యక్రమంలో బయ్యర్ సెషన్లు, ముందస్తుగా షెడ్యూల్ చేసిన బి2బి సమావేశాలు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు ఉంటాయి. వీటి ద్వారా రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను పరిచయం చేసుకుని, ఎగుమతుల విస్తరణకు అవకాశాలు పొంద గలుగుతాయి.

**ఎగుమతులకు సిద్ధమైన స్థానిక సంస్థలకు అవకాశం..** ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కలిగి, ఎగుమతి సిద్ధత కలిగిన ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈలు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. వివిధ రంగాల ప్రతినిధులకు సమాన అవకాశాలు ఇవ్వడం లక్ష్యంగా ఎంపిక పారదర్శకంగా జరగనుంది. ఈ ప్రయత్నం ద్వారా రాష్ట్రాన్ని గ్లోబల్ సోర్సింగ్ గమ్యస్థానంగా నిలపడం, స్థానిక సంస్థలకు విదేశీ మార్కెట్‌లతో నేరుగా పరిచయం కల్పించడం ఉద్దేశం.

## జర్నలిస్ట్ రమేష్ బాబుకు మాతృవియోగం - నిమ్మరాజు పరామర్శ



**గుంటూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** పెదనందిపాడు కేంద్రంగా విశాలాంధ్ర దినపత్రికకు సుదీర్ఘకాలం విలేకరిగా పనిచేసిన ముసునూరు రమేష్ బాబుకు మాతృవియోగం సంభవించింది. గుంటూరులోని స్వగృహంలో భరతమాత సుశీల (93) బుధవారం ఉదయం కన్నుమూయగా, సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. రమేష్ బాబు తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు వీర రాఘవయ్య (99) సరిగ్గా 6 నెలల క్రితమే పరమపదించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రైతు సంఘం కార్యదర్శిగా పనిచేసిన రమేష్ బాబు, ప్రస్తుతం సత్తెనపల్లి నియోజకవర్గానికి సిపిఐ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. వీరి కుటుంబానికి సన్నిహితుడైన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు గురువారం వారి నివాస గృహానికి వెళ్లి, ఆరు మాసాల్లోనే తల్లిదండ్రులను కోల్పోయి విషాదంలో వున్న రమేష్ బాబును పరామర్శించి, ఓదార్చారు.

# తిరువూరు నియోజకవర్గంలో 99 శాతం కేడర్ చిన్ని వైపేనా!



**విస్సన్నపేట,నవంబర్ 6 (వార్తాప్రభ) :** నవ్యాంధ్రలో తిరువూరు నియోజకవర్గ మూడవ శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు ఎంపీ కేశినేని చిన్నిపై చేసిన ఆరోపణలతో క్రమశిక్షణ సంఘం ముందుకు వెళ్ళవలసి వచ్చింది. అదే సమయంలో ఎంపీ కూడా అదే బాటలో అడుగులు వేసే పరిస్థితి రావడం కోసమేరువుగా చెప్పుకోవచ్చు. నియోజకవర్గంలో విస్సన్నపేట ఏ కొండూరు తిరువూరు గంపలగూడెం మండలాలలో కేడర్ మొత్తం ఎంపీ కి సపోర్ట్ చేయడం ఎమ్మెల్యే శ్రీనివాసరావుకు మింగుడు పడని సమస్య అని చెప్పాలి. మొదటి శ్రేణి నాయకులు పోల్ మేనేజ్మెంట్ పై సంపూర్ణ అవగాహన ఓటు బ్యాంకు సాధించే విషయంలో అపర చాణక్యులు అయిన వారందరూ ఎంపీ వైపే ఉండటం క్రమశిక్షణ సంఘం వద్దకు వెళ్లిన సమయంలోనే ఎంపీకి మద్దతుగా నియోజకవర్గ స్థాయి సమావేశం తిరువూరులో నాలుగు మండలా నాయకులు ఏర్పాటు చేయటం క్రమశిక్షణ సంఘం ఎదుట హాజరైన ఎమ్మెల్యే కొలికపూడి మీడియాతో మాట్లాడకుండా ఎలాంటి దరహాసం ప్రదర్శించకుండా కారు ఎక్కి వెళ్లిపోవడం ఇవన్నీ ప్రమాణాలుగా తీసుకుంటే తిరువూరు కు ఇన్చార్జిని ఇచ్చే అవకాశం ఉన్నదని కొందరు యూట్యూబర్లు వారి వారి చానల్స్ లో మాట్లాడుతున్నారు. మరికొందరు విద్యావంతుడు డాక్టరేట్ పొందిన వ్యక్తి ఐఏఎస్ ఐపీఎస్ ల కారా?నా కొలికపూడి శ్రీనివాసరావు గంటల తరబడి ఏ సబ్జెక్టు పైన అయినా నిలుచొని మాట్లాడగలిగిన వన్ అండ్ ఓన్లీ ఎమ్మెల్యే అని కొందరు అంటున్నారు. రాబోయే కాలంలో ఏ సమస్య ఉన్న పార్టీ అంతర్గత సమావేశాలలో పరిష్కరించుకోవాలి తప్ప మీడియాకు ఎక్కరాదని అల్టిమేట్ జారీ చేసే అవకాశం ఉంటుందని కొందరు అంటుంటే మరికొందరు తొలి దళిత శాసనసభ్యులు పై చర్య తీసుకుంటే ప్రజలలోకి ఎలాంటి పవనాలు వెళ్లే అవకాశం ఉంటుంది అనే ఆలోచన కూడా అధిష్టానం చేసే అవకాశం ఉంటుందని కొందరు వక్తులు అనుకుంటున్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తిరువూరు నియోజకవర్గానికి ఇప్పటివరకు ఒక చరిత్ర ఉన్నదని తిరువూరు నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీకి చెందిన శాసనసభ్యుడు గెలుపొందితే ఆ రాజకీయ పార్టీ శాసనసభ పక్ష నాయకుడిగా ఎన్నిక కావడం పరిపాలించడం జరిగిందని నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి ఎమ్మెల్యేగా తిరువూరు నియోజకవర్గంలో గెలిచి ప్రతిపక్షంలో కూర్చున్న శాసనసభ్యులుగా కొక్కిలిగడ్డ రక్షణ నిధి రికార్డు సృష్టించారని మలి శాసనసభ్యునిగా రక్షణ నిధి గెలిచి అధికార వైసీపీలో సేవలందించారని మూడవసారి గత ఎన్నికలలో వైసీపీ సీటు కేటాయించకపోవడంతో మాజీ శాసనసభ్యుడు రక్షణ నిధి హ్యాట్రిక్ కలలు నెరవేరలేదని టిడిపి పార్టీ నియోజకవర్గంలో రాబోయే జెడ్పిటిసి ఎంపీపీ గ్రామపంచాయతీ తదితర ఎన్నికలలో గెలవాలంటే ఒకే మాట ఒకే బాటగా అడుగు వేయవలసిన పరిస్థితి ఉన్నది అని సర్వత్రా వినిపిస్తుంది.

## టీడీపీ సభ్యత్వం ప్రమాద భీమా చెక్కు అందించిన ఎం ఎల్ ఎ కృష్ణప్రసాద్



**పెడన,నవంబర్ 6 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం ఆకుమర్రు గ్రామంలో బొల్లా రామ్మోహనరావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా 5.00 లక్షల చెక్కును గురువారం వారి ఇంటీ వద్దకు వెళ్లి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ. ఆకుమర్రు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీకి ప్రజలకు బొల్లా రామ్మోహనరావు ఎంతో సేవ చేశారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటే నడిచారు. అలాంటి వారి అకాల మరణం టీడీపీ కుటుంబానికి తీరని లోటు మీ కుటుంబం ఆత్మస్థైర్యంతో నిలబడేందుకు తెలుగుదేశం పార్టీ తరపున భరోసా కల్పిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంపిన ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్ ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాం మీ కుటుంబానికి అన్నివేళలా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ పోతన స్వామినాయుడు మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావుఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గోపి నాగబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల కార్యక్రమం



**విస్సన్నపేట,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలను ప్రైవేటీకరణ చేసే ఆలోచన మానుకోవాలని దానిని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రథసారథి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమం ప్రారంభమైంది. సత్తుపల్లి రోడ్ పద్మశాలి వీధి బి జె ఆర్ నగర్ తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమం జరిగినది. జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, మండల అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, టౌన్ పార్టీ అధ్యక్షులు నెక్కలకు వెంకట కుటుంబరావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పల్లిపం లక్ష్మయ్య, జిల్లా లీగల్ టీం కార్యదర్శి శిరసాని ప్రకాష్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి దస్తగిరి, ఎంపీటీసీ సభ్యులు గద్దల మల్లయ్య, మాజీ ఏఎంసి డైరెక్టర్ రెడ్డి నటరాజ్, నియోజకవర్గం మేధావుల ఫోరం అధ్యక్షులు అనసాని లాలయ్య, మాజీ శాఖా సంఘం అధ్యక్షులు మేకల రవి, మండల బీసీ నాయకులు కోట శీను, మండల కాపు నాయకులు రామవరపు శ్రీనివాసరావు దుర్గ రావు, శీలం శీను ముస్లిం నాయకులు బాండ్స్ టైలర్ బాజీ, బీసీ నాయకులు పెండెం సత్యనారాయణ, విక్రం సతీష్ ఖల్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం ఈ.ఓ. పోస్టులు పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల హక్కు

-రాష్ట్ర అధ్యక్షులు.డెమొక్రాటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి శ్రీను

**విజయవాడ, నవంబర్ 6 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యా శాఖలో ఎం.ఈ.ఓ పోస్టుల పదోన్నతులు ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశముగా కాకుండా లక్షలాది మంది పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఆత్మాభిమానానికి సంబంధించిన అంశముగా పరిగణించాలని పర్యవేక్షణకు సంబంధించిన ఎం.ఈ.ఓ, వన్ పోస్టుల లలో డిప్యూటీ డి.ఇ.ఓ, పోస్టుల్లో బోధన రంగంలో అత్యున్నత అనుభవం కలిగిన సీనియర్ ప్రధానో పాధ్యాయులను ఎం.ఈ.ఓ లను నియమించాలని సదరు పోస్టులు భర్తీ కొరకు ప్రభుత్వ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులను తగు దామాషా లో నియమించేందుకు రాష్ట్ర స్థాయి లో ఉన్నత స్థాయి అధికారులతో ఒక కమిటీ వేసే విధంగా గా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతి నిధ్యం చేయాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్ డి. శ్రీను ఆధ్వర్యంలో డెమొక్రటిక్ పిఆర్టి యు నాయకులు గురువారం ఉదయం గుంటూరు లో కృష్ణ గుంటూరు జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ అలపాటి రాజేంద్ర ప్రసాద్ ని కలిసి సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డి. శ్రీను మాట్లాడుతూ ఇటీవల కాలం లో ఉపాధ్యాయులకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చాకచక్యంగా పరిష్కరించిన ఘనత అనుభవం ఎమ్మెల్సీ ఆలపాటి రాజా కుందని అదే స్ఫూర్తితో ఈ ముఖ్యమైన అంశాన్ని పరిశీలించి జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు తగు న్యాయం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి తగు న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలని కోరారు.ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఈ అంశాన్ని తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించ డానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు గుంటూరు జిల్లా నాయకులు జువ్వా జ్ఞానేశ్వర్, కుమార్ రాజా, ఆనంద రావు, సుధాకర్ శ్రీలక్ష్మి పద్మ కోటి యన్ టి ఆర్ జిల్లా అచ్చన శ్రీనివాస్ పాల్గొన్నారు



## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామికి విన్నపం

-శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు తోడుగా వుండాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిని వేడుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో యార్లగడ్డ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కూటమి పాలనలో అభివృద్ధికి ఆటంకాలు కలుగకుండా చూడాలని వెంకన్న స్వామిని కోరుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు. గన్నవరం అభివృద్ధికి తోడుగా ఉండాలని, రాష్ట్రంలో శరవేగంగా సాగుతున్న పరిశ్రమల ఏర్పాటుకు స్వామివారు అండగా ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పాడిపంటలు సంవృద్ధిగా పండి రైతులందరూ సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని స్వామికి మొక్కుకున్నట్లు యార్లగడ్డ తెలిపారు.

## రెవెన్యూ అటవీ శాఖ జాయింట్ ఇన్స్పెక్షన్



**విస్సన్నపేట,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండ పర్వ ఆర్ఎస్ నెంబర్ 298లో సంబంధిత భూములకు సంబంధించి రెవెన్యూ మరియు ఫారెస్ట్ జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మాధురి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాధాకుమారి ఏడి ఆఫ్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సెక్షన్ ఆఫీసర్ సాయి లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, ఆర్ఐ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాపుల ఐక్యంగా ఉండాలి

-పిలుపునిచ్చిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**అవనిగడ్డ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంక్షేమ సంఘం నాగాయలంక మరియు కాపునాడు అవనిగడ్డ నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వనసమారాధన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ వారి తండ్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాగాయలంకలో వంగవీటి మోహన రంగా గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యంగా ఉంటేనే కాపుల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గతంలో కాపులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు స్వర్గీయ వంగవీటి మోహనరంగా అండగా నిలబడే వారిని, ప్రస్తుతం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఆయన ఆశయాలు కనుగొనంగా ముందుకు వెళున్నామని తెలిపారు. కాపులలో ఉన్న అన్ని వర్గాలు ఐక్యంగా ఉండాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర కాపు సంఘం జేఏసీ నాయకులు చందు జనార్దన్ రావు, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ బాడిత శంకర్, అవనిగడ్డ కాపు సంఘం అధ్యక్షులు భోగాది సోమశేఖర్, కాపు నాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రమణ్యం, జనసేన పార్టీ నాయకులు బెస్ట్ హాస్పిటల్ డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, కమతం సాంబశివరావు, రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షులు సంకట లక్ష్మణ రావు, జనసేన పార్టీ పామర్రు నాయకులు మంటాడ విజయ్, పెనమలూరు జనసేన పార్టీ నాయకులు కొండవీటి ఈశ్వర్ రావు, స్థానిక కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిల్ టెస్టింగ్ పై విద్యార్థులకు రెండు రోజుల వర్క్ షాప్



**మైలవరం,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, "ఏరిస్ ఆగ్రో లిమిటెడ్" భాగస్వామ్యంతో "సాయిల్ టెస్టింగ్" అంశంపై విద్యార్థులకు గురువారం రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు.ఈ వర్క్ షాపు కు హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి మాట్లాడు తూ మానవుడు ఆరోగ్యం కొరకు రక్త పరీక్ష లు ఏ విధంగా అవసరమో అలాగే వ్యవసాయ భూమిలో సారవంతం తెలుసుకోవడానికి "సాయిల్ టెస్టింగ్" అవసరమని అన్నారు. దీనివల్ల కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థుల కు అవగాహన కల్పించారు.ఈ వర్క్ షాప్ ద్వారా భూసార పరీక్ష యొక్క లాభాలు, విధానము విద్యార్థిని విద్యార్థులు స్వయంగా నేర్చుకునే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఏరిస్ అగ్రో లిమిటెడ్ జోనల్ మేనేజర్ అశోక్ మాట్లాడుతూ వ్యవసాయ భూమికి అవసరమయ్యే ప్రాథమిక, ద్వితీయ మరియు సూక్ష్మ పోషకాలు ఏమేమిటి మరియు మొక్కలకు వాటి ఉపయోగం , వాటి లోపం వల్ల కలిగే నష్టాలు ఈ వర్క్ షాప్ నందు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల రసాయన శాస్త్ర హెచ్ వో డి డాక్టర్ వి.ఫణి కుమార్, కామర్స్ హెచ్ వో డి డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, ఏరిస్ అగ్రో లిమిటెడ్ ఆర్అండ్ డి విభాగం నుంచి రాధిక మరియు ట్రైనింగ్ నిపుణులు, కళాశాల రసాయన మరియు వృక్షశాస్త్ర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 'బాలబంధు శ్రీ సమతారావు' అవార్డుకు గద్వాల సోమన్న ఎంపిక



**కర్నూలు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్య వేత్త, బాలబంధు గద్వాల సోమన్నను 'బాలబంధు శ్రీ సమతారావు' అవార్డు వరించింది.శాఖా గ్రంథాలయం, అలపాటి కళావతి రవీంద్ర పీఠం మరియు ఫౌండేషన్ ఫర్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ తెనాలి వారు బాలసాహిత్యంలో కవి సోమన్న విశేష కృషికి గాను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ నెల 20వ తేదిన ఈ అవార్డు గద్వాల సోమన్న అందుకోనున్నారని ఈ సంస్థ అధ్యక్షులు సహజ కవి డా.అయినాల మల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.అవార్డు గ్రహీత గద్వాల సోమన్నను ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.

# మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణలో నూతన శకం

- జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి వినూత్న ఆలోచనతో ఏక కాలంలో ఆకస్మిక తనిఖీలు
- పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పోషకాహారం, పరిశుభ్రత భేష్

**భీమవరం,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోషకమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణకు కొత్త ఊపునిచ్చారు జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి. విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధతో ప్రతి పాఠశాలలో భోజనం నాణ్యతను పరిశీలించాలంటూ ఆమె ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం మండల స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంఈఓలు పాఠశాలలను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, స్వయంగా భోజనం రుచి చూశారు. వారిచ్చిన సమగ్ర నివేదికల ప్రకారం జిల్లావ్యాప్తంగా ఈ పథకం సంతృప్తికరంగా అమలవుతోందని స్పష్టమైంది . విద్యార్థులు తమకు అందిస్తున్న నాణ్యమైన ఆహారం పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తంచేశారు.

**భీమవరం పర్యటనలో కలెక్టర్ చిన్నారులతో సహపంక్తి భోజనం..** భీమవరం పట్టణంలోని గునుపుడి పీఎస్ఎం గర్ల్స్ హైస్కూల్ను కలెక్టర్ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో పాటు కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉత్సాహపరిచి ప్రతిరోజూ పాఠశాలలో భోజనం చేయాలని, పోషకాహారంతో ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. సమతుల ఆహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గుడ్డు, పప్పుధాన్యాలు శక్తి, ఏకాగ్రత పెంచుతాయని కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. పోషక నిపుణుల సలహాలతో ప్రభుత్వం రూపొందించిన మెరుగైన మెనూను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి పోషకాహారం కీలకమని నాగరాణి తెలిపారు.

**ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మెనూ ..** వెజిటబుల్ పులావ్, ఆలుగడ్డ



కూర, ఉడికించిన గుడ్డు, రాగి మాల్ట్ వంటివి ఈ రోజు పాఠశాలల్లో వడ్డించారు. విద్యార్థులు భోజనం రుచిగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కలెక్టర్ ప్రతి విద్యార్థి పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేయాలని, తల్లిదండ్రులు ముఖ్యంగా బాలికలను ప్రోత్సహించాలని సూచించారు.

**జిల్లా వ్యాప్తంగా సమన్వయ పర్యవేక్షణ..** జిల్లాలోని అన్ని మండలాల్లో అధికారులు ఒకేసారి పాఠశాలలను సందర్శించటం ప్రత్యేకతను చాటుతోంది. ప్రతి మండల స్థాయి అధికారి విద్యార్థులతో మాట్లాడటం, యోగ క్షేమాలు తెలుసుకుంటూ అక్కడే భోజనం చెయ్యటంతో అందరిలోనూ ఒక్క సరిగా కదలిక వచ్చింది. ఎక్కువ శాతం పాఠశాలల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత సంతృప్తికరంగా ఉన్నట్లు నివేదికలు తెలియజేశాయి. కలెక్టర్ నాగరాణి నిరంతర పర్యవేక్షణతో కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భీమవరం పర్యటనలో మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అరవల్లి రాంబాబు, హెడ్మాస్టర్ బి.ఎస్.ఎస్. సాయిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు లో కొత్త స్తంభాలపై విద్యుత్ లైన్ల ఏర్పాటు...



**పెనుగంచిప్రోలు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో గురువారం, కాకాని బజార్, యాదవ్ బజార్, బైపాస్ రోడ్డు తో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ పాత స్తంభాల స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్తును పునరుద్ధించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. పాత స్తంభాలకి వైర్లు క్రిందికి ఉండడం వలన వాహనాలకి ఇబ్బంది కలుగుతున్న దృశ్య నూతన స్తంభాల ఏర్పాటు చేసి పనులను చేస్తున్నామని ఈవో తెలిపారు..

# టిడిపి ప్రభుత్వం హయ్యంలోని ఎస్సీ, బీసీ కాలనీల అభివృద్ధి



**కంకిపాడు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఎస్సీ బీసీ కాలనీల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. మండలంలోని కోలవెన్ను గ్రామంలో పంచాయతీ నిధులు 40 లక్షల తో నిర్మించే డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో ఎస్సీ, బీసీ కాలనీలో సిమెంట్ రోడ్ల పనులు నూరు శాతం పూర్తి చేశామన్నారు. గ్రామంలో రవాణా మార్గం ఉన్న నెపల్లీ, కోమటిగుంట లాక్ రోడ్డు అభివృద్ధి చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ సురేష్, ఎంపీపీ నేరుసు రాజ్యలక్ష్మి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్ని ధనయ్య, వైస్ చైర్మన్ కళ్యాణి, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, సంఘపు రంగారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు బొబ్బ శ్రీను, కూటమి ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 8న శ్రీ లక్ష్మి గణపతి హెూమం

**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** పట్టణంలోని మెయిన్ రోడ్ లో వెంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో ది 08-11-2025 శనివారం కార్తీక మాసం బహుళ చవితి సంకష్ట హర చతుర్థి సందర్భముగా శ్రీ స్వామి వారి ఆలయ ఆవరణలో వేద పండితులు చే ఉదయం 10-00లకు లక్ష్మీ గణపతి హెూమం పూజా కార్యక్రమము నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈ ఓ) యార్లగడ్డ వాసు మరియు పాలకవర్గ చైర్మన్ సాయిన రాజేష్ లు తెలిపారు. ఈ హెూమం పూజలో పాల్గొను భక్తులు rs 516/-లు దేవస్థానం కౌంటర్ నందు చెల్లించి తగు రసీదు పొంది మీ యొక్క గోత్ర నామములు నమోదు చేయించుకోవాలని కోరారు.

# దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం.

**స్థాయిని నిలిపే బాధ్యత మీదే....**
**అతిపెద్ద ప్రొబెషనరీ డీఎస్పీల బ్యాచ్ తో డిజిపి బి. శివధర్ రెడ్డి ఐపిఎస్**



**హైదరాబాద్: నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ ప్రథమ స్థానంలో ఉందని ఆ స్థాయిని నిలుపుకోవలసిన బాధ్యత ప్రొబెషనరీ డిఎస్పీల పైన కూడా ఉందని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి అన్నారు. ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో గురువారం నాడు జరిగిన ప్రొబెషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ల శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి డిజిపి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ ,టీజీ సీఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, పోలీస్ కమిషనర్లు వి. సి .సజ్జనార్ (హైదరాబాద్), సుధీర్ బాబు(రాచకొండ), అవినాష్ మహంతి(సైబరాబాద్) తదితరులు పాల్గొన్న కార్యక్రమంలో ప్రొబెషనరీ డిఎస్పీలనుఉద్దేశించి డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ గురువారం నాడు ప్రసంగించారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ పోలీస్ కుటుంబంలోకి అడుగుపెడుతున్న 112 మంది ప్రొబెషనరీ డిఎస్పి లతొ కూడుకున్న అతి పెద్ద బ్యాచ్ ఇదేనని వెల్లడించారు. రానున్న పది నెలల శిక్షణ కాలం మీ నాయకత్వ పయనానికి అకాడమీ పునాది వేస్తుందని, ఈ అకాడమీ వాతావరణం మీలో క్రమశిక్షణ, సమయపాలన, దృక్పథంలో మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. డిజిపి మాట్లాడుతూ....పోలీస్ అధికారి కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా దాని ఆత్మను అర్థం చేసుకోవాలని, నిష్పాక్షికత, ఓర్పు, సహానుభూతి వంటి విలువలే ఒక అధికారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ప్రజలు మిమ్మల్ని అధికారులుగా కాదు న్యాయ ప్రతినిధులుగా చూస్తారని చెప్పారు.శిక్షణ కఠినమైనదే అయినా ప్రతి క్రమశిక్షణా చర్యలో ఒక అర్థం ఉందని, డ్రిల్, వ్యాయామం, సమిష్టి కృషి ఇవన్నీ మీలో ఆత్మనిగ్రహం పెంచుతాయని ప్రొబెషనరీ డిఎస్పి లకు వివరించారు. క్రమశిక్షణ అంటే శిక్ష కాదు, సంసిద్ధత అని స్పష్టం చేశారు.గ్రేహౌండ్స్, ఆక్టోపస్, సీఐ సెల్, టిజీఎస్‌బీ, ఈగిల్ వంటి ప్రత్యేక సంస్థల ద్వారా తెలంగాణ పోలీస్ ఆధునిక పోలీసింగ్‌లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, కమాండ్ కంట్రోల్ సెంటర్, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలకు నిదర్శనాలని తెలిపారు.ఈ బ్యాచ్‌లో 38 మంది మహిళా అధికారులు ఉండటం గర్వకారణమని, తెలంగాణ పోలీస్ భవిష్యత్తు మీరే అని అన్నారు. గౌరవం, సమానత్వం ఇక్కడి నుంచే ప్రారంభమవ్వాలని సూచించారు.నాయకత్వం అధికారంతో ప్రారంభమవదని, మీ ప్రవర్తన, నిజాయితీ, సహానుభూతి, సహచరుల పట్ల సానుకూలత ఎ ఇవే నిజమైన నాయకత్వ లక్షణాలని అన్నారు. ఇతరులను నడిపించాలంటే ముందుగా సేవ నేర్చుకోవాలని సూచించారు.తెలంగాణ ప్రజలు తమ పోలీసులపై అపార విశ్వాసం కలిగి ఉన్నారని, ఆ విశ్వాసం మనం సంపాదించుకున్నదని, 'సేవతో గౌరవం పొందడం' మన నినాదమని తెలిపారు. యూనిఫాం ధరించే ప్రతి సారి ఆ విలువలు మీ ప్రవర్తనలో ప్రతిఫలించాలన్నారు.ప్రొబేషనరీ అధికారులకు మూడు ప్రాథమిక విలువలను పాటించాలని సూచించారు ఎ నిజాయితీ, సహానుభూతి, వృత్తి నైపుణ్యత. ఎవరూ చూడని వేళల్లో కూడా సత్యనిష్ఠగా ఉండాలని, పౌరుడి భావనను అర్థం చేసుకోవాలని, పనిలో ప్రావీణ్యం సాధించాలని తెలిపారు.పోలీస్ అధికారికి నిజమైన అధికారం యూనిఫాం మీద ఉన్న నక్షత్రాల వల్ల రాదనీ,ప్రజల కళ్లలో కనిపించే విశ్వాసం వల్ల వస్తుందని చెప్పారు. భద్రత, గౌరవం, న్యాయం, వృత్తి నైపుణ్యతకు ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు.డిజిపి తన ప్రసంగం ముగింపు సందర్భంగా "విధి నిర్వహణతో గౌరవం, సత్యనిష్ఠతో నాయకత్వం, కరుణతో రక్షణ కల్పించేలా శిక్షణ పొందాలన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ మాట్లాడుతూ.... పది నెలపాటు జరగనున్న శిక్షణ కార్యక్రమానికి సంసిద్ధులై ఉండాలని అన్నారు. మొదటి దశలో 42 వారాలపాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా సిలబస్ కాపీలను డిజిపి ఆవిష్కరించారు. శిక్షణ పొందుతున్న ట్రైనీలు వారి అనుభవాలను పంచుకున్నారు. ఐజిపిలు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఎం .రమేష్, రమేష్ నాయుడు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు ఎన్.వెంకటేశ్వర్లు , మురళీధర్ , జి కవిత తదితరులు శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరూ పై ఉండాలి

**బిజెపి నేత ఎం. రవికుమార్ యాదవ్ ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,నవంబర్ 6 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్, శ్రీరామ్ నగర్ కాలనీలోని రామాలయం ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బిక్ష ఏర్పాటు చేసిన శ్రీకాంత్ యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు,ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు,శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పట్టి నిత్య పూజలు,ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు అందరిపై ఉంటాయన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి...

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతుగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్**



**జవహర్ నగర్, నవంబర్ 06:(వార్తా ప్రభ)**జూబ్లీహిల్స్ లో ఉప ఎన్నిక సందర్భంగా గురువారం తెలంగాణా రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎర్రగడ్డ, బోరబండ, శంకర్ లాల్ నగర్, వెంకటేశ్వర నగర్ కాలనీ, సుల్తాన్ నగర్, తదితర కాలనీలలో ఉన్న వికలాంగుల ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మొనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వికలాంగులకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఆసరా పింఛన్లు 4016 రూపాయలు ఇచ్చి దివ్యాంగులకు వారి కుటుంబాలకు అండగా నిలిచిన కెసిఆర్ ప్రభుత్వం కాబట్టి ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తు గా ఓడించి వికలాంగుల ఓటు బ్యాంకు తెలిసేలా చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం 6000 రూపాయలు పింఛన్ల హామీ 23 నెలలు అవుతున్న ఈరోజు వరకు అమలు కాలేదు. మీరు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మీరు వికలాంగుల ఓట్లు అడగాలి అంటే వికలాంగులకు బాకీ పడ్డ 46వేల రూపాయలు ఒక్కొక్కరికి చెల్లించి దివ్యాంగులను ఓట్లు అడగాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మున్నా, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ నయీమ్, వై వి రమణ, స్థానిక దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దీపావళి స్నేహ మిలన్





**హైదరాబాద్: నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అగర్వాల్ సమాజ్ మురళీనగర్ శాఖ దీపావళి స్నేహ మిలన్ కార్యక్రమం మురళీనగర్‌లోని సంకట్ మోచన్ హనుమాన్ ఆలయం సమీపంలో వైభవంగా జరిగింది. శాఖ మంత్రి దినేష్ కుమార్ కేడియా విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం కార్యక్రమంలో మొదటగా భగవాన్ అగ్రసేన్‌జీ యొక్క 18 గోత్రాల ప్రకారం 18 హారతి పల్లెములతో మహాహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తా, సలహాదారు బద్రివిశాల్ బన్సల్, మంత్రి వికాస్ కిసాన్, కోశాధికారి అచల్ గుప్తా హాజరయ్యారు. కార్యక్రమంలో, శాఖ సీనియర్ సభ్యులు ప్రమోద్ కేడియా, కరోడీమల్ నర్సింగ్‌పురియా అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ గుప్తాకు స్వాగతం పలికారు. బద్రివిశాల్ బన్సల్‌ను విశ్వనాథ్ షాబాజ్‌పురియా, హరికిషన్ మిట్టల్ సత్కరించారు. శాఖ అన్ని పదాధికారులు వికాస్ కిసాన్, అచల్ గుప్తాలకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అనిరుధ్ గుప్తా సభ్యులందరినీ సభ్యత్వ ప్రచారంలో చేరి సభ్యుల సంఖ్యను పెంచాలని కోరారు, బద్రివిశాల్ బన్సల్ సభ్యులందరూ ఆహారం, పానీయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రమోద్ కేడియా శాఖ పదాధికారులకు, సభ్యులకు శాఖ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సభ్యుల హాజరును బట్టి 10 వెండి నాణేలను లక్కీ డ్రాలో ఉంచారు. శాఖలో అదనంగా సంగీత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో గాయకుడు మనోజ్ శర్మ పాత సినిమా పాటలతో అందరినీ ఎంతగానో అలరించారు.అగర్వాల్ సమాజ్ మురళీనగర్ శాఖ కార్యాలయంలో దీపావళి స్నేహ మిలన్ సందర్భంగా తెలంగాణ రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌కు శాఖ సీనియర్ సభ్యులు కరోడీమల్ నర్సింగ్‌పురియా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాఖ అధ్యక్షులు దినేష్ షాబాజ్‌పురియా, ఉపాధ్యక్షులు మహేంద్రకుమార్ సింగానోడియా, మంత్రి దినేష్ కుమార్ కేడియా, సహ మంత్రి ముఖేష్ గోయల్, కోశాధికారి ఉమేష్ అగర్వాల్, మాజీ అధ్యక్షులు రాజేంద్ర భల్వాలే, కార్యవర్గ సభ్యులు రాకేష్ నర్సింగ్‌పురియా, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షులు అనిరుధ్ అగర్వాల్, గౌరవ మంత్రి వికాస్ కేషాన్, కోశాధికారి అచల్ గుప్తా, సలహాదారు బద్రివిశాల్ బన్సల్, ప్రమోద్ కేడియాలను సీనియర్ సభ్యులు కరోడీమల్ నర్సింగ్‌పురియా, శాఖ అధ్యక్షులు దినేష్ షాబాజ్‌పురియా, ఉపాధ్యక్షులు మహేంద్రకుమార్ సింగానోడియా, దినేష్ కుమార్ కేడియా, సహ మంత్రి ముఖేష్ గోయల్, కోశాధికారి ఉమేష్ అగర్వాల్, మాజీ అధ్యక్షులు రాజేంద్ర భల్వాలే, కార్యవర్గ సభ్యులు సత్కరించారు

# నవంబర్ 9న శ్రీకృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్తిక మాస వనభోజన మహోత్సవం



**హైదరాబాద్, నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీకృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వైభవోపేతంగా నిర్వహించే కార్తీక మాస వనభోజనం మహోత్సవం నవంబర్ 9న ఆదివారం బీరంగూడ వద్దగల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ చైర్మన్ జొన్నలగడ్డ బసవరాజు యాదవ్ మరియు వైస్ చైర్మన్ డొక్కు వెంకటేశ్వరరావు యాదవ్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వనభోజ మహోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ శాసనసభ్యులు ఎం బిక్షపతి యాదవ్, సీనియర్ సిపిఐ రాష్ట్ర నాయకులు వీర్ల ప్రకాష్ రావు యాదవ్, బిజెపి నేత ఎం రవి కుమార్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మెట్టు కుమార్ యాదవ్, బూరుగడ్డ పుష్ప నాగేష్ యాదవ్, రాగం నాగేందర్ యాదవ్ లతోపాటు మాజీ కార్పొరేటర్లు వివిధ వర్గాల ప్రముఖ యాదవ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని శ్రీకృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డొక్కు శ్రీనివాస్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామాల రాజు, జనరల్ సెక్రెటరీ డి హరిబాబు యాదవ్ లు తెలిపారు. నవంబర్ 9న ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమంతో ప్రారంభమయ్యే ఈ మహోత్సవ కార్యక్రమాలు సాయంతో 5 వరకు కొనసాగుతాయని వారు తెలిపారు. 10:30 కు పరిచయ కార్యక్రమం, 11 గంటలకు చిన్న పిల్లలకు డాన్స్ ప్రోగ్రాం, 11:30 కి బి గంగరాజు ఆర్కెస్ట్రా, 12:30కు భోజన కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటలకు సాంస్కృతిక వినోద కార్యక్రమాలు నాలుగు గంటలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. లక్కీ కపుల్, కపుల్స్ బాల్ గేమ్, స్పూన్ రేస్, మ్యూజికల్ చైర్, టాగ్ ఆఫ్ వార్, రన్నింగ్ రేస్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. యాదవ జాతి ఐక్యత చాటే విధంగా యాదవ సోదర సోదరీమణులందరు సకుటుంబ సపరివారంగా విచ్చేయాలని శ్రీకృష్ణ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ శ్రీ జొన్నల గడ్డ బసవరాజు మరియు వారి మిత్రబృందం ఒక ప్రకటనలో కోరారు.

# మైసమ్మ జోలికి వచ్చినోళ్ళు మటాషే!!

- మట్టిలో కలిసిపోవుడే... మాయమైపోవుడే
- గుళ్ళు కూల్చి మనోభావాలు దెబ్బతీశారు
- ప్రజలు తిరగబడితే ఎలా ఉంటుందో కాస్కోండి
- ఇగ ఒక్కొక్కరికి నూకలు చెల్లుతున్నాయి
- బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి






**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 6 (వార్తాప్రభ ప్రతినిధి)**మైసమ్మ జోలికి వచ్చినోళ్ళు మటాషే అని మట్టిలో కలిసిపోవుడే... మాయమైపోవుడే అని బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత అర్ధరాత్రి... గోదావరిఖని ప్రాంతంలోని రోడ్లపై వెలసిన గ్రామ దేవతలు అయినటువంటి దారి మైసమ్మ, వేలుపమ్మ గుళ్ళు కూల్చి వేసిన నేపథ్యంలో తదితర ప్రాంతాలను బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి తన అనుచరులతో కలిసి సందర్శించారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరి మాట్లాడారు. గ్రామ దేవతలు అయినటువంటి దారి మైసమ్మ, వేలుపమ్మ గుళ్ళు కూల్చి వేసిన వారు మూరు?లు అని, హిందువుల మనోభావాలు దెబ్బతీశారు అని వారిని మైసమ్మ దేవత వదిలిపెట్టదు అని మండిపడ్డారు. రాత్రికి రాత్రే పదుల సంఖ్యలో కూల్చివేయాల్సిన అవసరం ఎవరికి వచ్చినది అని, మున్సిపల్ అధికారులు కూల్చారా అని ప్రశ్నించారు. ప్రజలు తిరగబడితే ఎలా ఉంటుందో కాస్కోండి అని ఇగ ఒక్కొక్కరికి నూకలు చెల్లుతున్నాయి అని అన్నారు. సంబంధిత అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరంగా, న్యాయపరంగా కొట్లాడుతామని రామగుండం ప్రజలకు, హిందూ ప్రజలకు భరోసా ఇచ్చారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున బోరబండ డివిజన్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన: సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ ,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ అబిద్, చిమట నాగేశ్వరరావు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళల కాంగ్రెస్ నాయకురాలు, పాల్గొన్నారు

## మైనర్ బాలిక పై లైంగిక దాడికి ప్రయత్నించిన నిందితుని సబ్ జైలుకి తరలింపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,గరీబ్ పేట గ్రామానికి చెందిన తెల్లబోయిన వినయ్ఏగణేష్ ,24 సం, అనే వ్యక్తి తన అమ్మమ్మ ఊరు గొల్లగూడెం గ్రామంలో తేదీ 02.11.2025 న మధ్యాహ్నం ఎవ్వరూ లేని సమయంలో అదే గ్రామానికి చెందిన 16 సంవత్సరాల మైనర్ బాలికను బలవంతంగా లాక్కొని ఇంట్లోకి తీసుకొని వెళ్లి అమ్మాయి శరీర భాగాలపై చేతులు వేసి అసభ్యకరంగా ప్రవర్తించాడని అమ్మాయి తల్లిదండ్రులు సుజాతనగర్ పోలీస్ స్టేషన్కు వచ్చి తెల్లబోయిన వినయ్ పై చర్య తీసుకోవాలని ఫిర్యాదు ఇవ్వగా అ ఫిర్యాదు పై తేదీ 04.11.2025 సుజాతనగర్ పోలీస్ స్టేషన్ నందు ముద్దాయి పై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు కేసు విచారణలో భాగంగా గురువారం నిందితుడిని ఎస్సై రమాదేవి అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు పంపగా కోర్టు వారు అతనినీ రిమాండ్ కు భద్రాచలం సబ్ జైల్ కి పంపించారు

## సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి



**తొర్రూరు నవంబర్6(వార్తా ప్రభ)** ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అన్నారు.మండలంలోని చెర్లపాలెం గ్రామంలో తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్%-%1, యూనిట్%-%2 ఆధ్వర్యంలో మూడవరోజు గురువారం ప్రత్యేక శిబిరం కొనసాగింది. దానిలో భాగంగావలంటీర్లు గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పరిసరాలలో శ్రమదానం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యానాయక్, డాక్టర్ సుజాతలతో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ రాములు మాట్లాడారు. విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు సేవాగుణాన్ని అలవర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని, మానవసేవే మాధవ సేవ అని పేర్కొన్నారు.జాతీయ సేవా పథకం క్యాంపులో పాల్గొనడం ద్వారా అందించే సర్టిఫికెట్ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఎస్ సీ కోఆర్డినేటర్ వై. రవీంద్రారెడ్డి, అధ్యాపకులు డాక్టర్ పార్వతి, శ్రీనివాస్, విజయ్ , రాధిక, వలంటీర్లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి**

**హుస్నాబాద్ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, ఇంకా ఆలస్యం చేస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్‌లో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేపాల్‌లో తొమ్మిది వామపక్ష పార్టీలు

# లైబ్రరీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది

**మచిలీపట్నం కార్పొరేషన్ కమిషనర్.**

**మచిలీపట్నం నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లా గ్రంథాలయంలో గురువారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు ,ప్రముఖ నవలా రచయితలు, సాహితీవేత్తలు అయిన అడివి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ ల చే రచించబడిన పలు సాహితీ, ఆధ్యాత్మిక వివిధ రూపాల్లో రూపొందించిన చారిత్రాత్మకమైన నవలలు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ ద్వారా జిల్లా కేంద్ర గ్రంథాలయం అధికారి, బి. విజయ్ కుమార్ కు పాఠకుల సౌకర్యార్థం అందజేశారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు మాట్లాడుతూ ప్రముఖ సాహితీవేత్తలు, నవలా రచయితలు అడవి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ ల చే రచించబడిన సాహిత్య, ఆధ్యాత్మిక, వివిధ నవలలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయి అన్నారు. అడవి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ లు ఎంతో కష్టపడి సమాజం కోసం రచించిన పుస్తకాల ద్వారా సమాజాన్ని జాగృతం చేయాలి అనే వారి ఆశయాలను భావితరాలకు



తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. అడవి బాపిరాజు, విశ్వనాథ సత్యనారాయణ ల జయంతి, వర్ధంతిల కార్యక్రమాలను లైబ్రరీలలో జరుపుతూ, వారి జీవిత విశేషాలను పాఠకులకు తెలియజేయాల్సిన బాధ్యత లైబ్రరీల నిర్వాహకులపై ఉంది అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ లైబ్రరీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు. లైబ్రరీలలో ఉన్న పుస్తకాల ద్వారా విజ్ఞానం పెరిగి సమాజం కోసం ఏమి చేయాలో అనే ఆలోచన ప్రతి ఒక్కరిలోనూ కలుగుతుంది అన్నారు. తల్లిదండ్రులు చిన్నతనం నుండి పిల్లలను లైబ్రరీలకు పంపుతూ పుస్తక పఠనం ద్వారా కలిగే లాభాలను పిల్లలకు తెలియచేయాలి అని సూచించారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో జిల్లా లైబ్రరీని మరింత అభివృద్ధి చేస్తాము అన్నారు. ఇటీవల బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన పి. వి. ఫణి కుమార్ ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ కమిషనర్, సిహెచ్ వివిఎస్ బాపిరాజు, జిల్లా కేంద్ర గ్రంథాలయ అధికారి, బి. విజయ్ కుమార్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, వేము కోటేశ్వరరావు తదితరులు పి. వి. ఫణి కుమార్ ను అభినందించి, ఘనంగా జిల్లా లైబ్రరీలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబాను దర్శించుకున్న జంపాల

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జంపాల సీతారామయ్య**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):** పవిత్రమైన కార్తీక మాసం సాయిబాబాకు అత్యంత ఇష్టమైన గురువారం నాడు కొండపల్లిలో బి కాలనీ లో గల షిరిడి సాయిబాబా గుడిలో సాయిబాబా ను దర్శించుకున్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. ఈ సందర్భంగా గుడి ధర్మకర్తలు మరియు కమిటీ సభ్యులు స్వాగతం పలికి బాబా వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారి కండువాతో సత్కరించి ప్రసాద్ అందజేశారు.అనంతరం ప్రతి గురువారం జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు జంపాల సీతారామయ్య. స్వయంగా భక్తులకు అన్న వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో సాయిబాబా గుడి దర్శన చేయటం సంతోషకరమని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న గుడి కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆ శిరిడి సాయినాధుని ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

## కాలుష్య రోగాలకు శాశ్వత చికిత్స అందించాలి

***తుతు మంత్రంగా మెడికల్ క్యాంపులో నిర్వహణ తగదు***

***కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యులు అవులూరి వెంకటరామిరెడ్డి***



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఆధ్వర్యంలో గురువారం నాడు కొండపల్లి పట్టణంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అప్పుడప్పుడు మెడికల్ క్యాంపులు నిర్వహించి ఆర్భాటం తప్ప కాలుష్య బాధ్యత అనారోగ్యాలకు పరిష్కారం శూన్యమని చెప్పాలి. గురువారం మెడికల్ క్యాంపులో కాలుష్య నియంత్ర పోరాట సమితి సభ్యులు అవులూరి వెంకటరామిరెడ్డి వీటీపీఎస్ అధికారులను ప్రశ్నించారు. పరీక్షిస్తున్న వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం తూతూ మంత్రంగా పరీక్షలు నిర్వహించి వదిలేయటం ఎంతవరకు సబబు అని, కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజల రోగాలకు శాశ్వత చికిత్స అందించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కాలుష్యం వల్ల వివిధ రకాల వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని లాంటి రోగాలకు శాశ్వత చికిత్స అందించాలని ఈ దిశగా ప్రయత్నం చేయాలని ప్రజా ప్రతినిధులకు, వీటిపిఎస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## కైకలూరులో హౌస్ బ్రేకింగ్ కేసులో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష.

**కైకలూరు నవంబర్ 6 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లాలోని కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హౌస్ బ్రేకింగ్ కేసులో ఇద్దరు నిందితులకు గౌరవనీయ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, కైకలూరు ఈరోజు శిక్ష విధించింది.వివరాల ప్రకారం కైకలూరు ఎన్.జీ.ఓ. కాలనీలో నివసిస్తున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ ఇంటిలో సుమారు రూ.30,000 నగదు దొంగిలించబడిన ఘటనపై టౌన్ ఎస్ఐ వెంకట్ కుమార్ Cr.No.20/2025 (C.C.No.270/2025) U/s 331(4), 305(a) BNS% ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో అనుపోజు కృష్ణ వంశీ (21 సం., రాయలం గ్రామం, భీమవరం మండలం) మరియు ఓలేటి దుర్గా మల్లేశ్వరరావు ఏ ప్రదీప్ కుమార్ (25 సం., చిన్న తాడినాడ గ్రామం, కలిదిండి మండలం) అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.ముద్దాయిలు తమ నేరాన్ని అంగీకరించడంతో, గౌరవనీయ మేజిస్ట్రేట్ 7 నెలలు 19 రోజుల రిమాండ్ కాలాన్ని సాధారణ జైలు శిక్షగా పరిగణించి, ఒక్కొక్కరికి రూ.200/- చొప్పున జరిమానా విధించారు.ఈ కేసు విచారణలో కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ వెంకట్ కుమార్ కీలక పాత్ర పోషించారు. కోర్టు తీర్పుతో చట్టపరమైన న్యాయం నిలిచిందని పోలీసులు తెలిపారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో ఘనమైనది - జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో ఘనమైనదని, ప్రజల జీవనోపాదులను మెరుగుపరచడంలో మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశపు మందిరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశువుల మిషన్ %-% శాస్త్రీయ నిర్వహణ గొర్రెలు, మేకల పెంపకం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, ఆ శాఖ చేపడుతున్న వివిధ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశ స్థూల దేశీయోత్పత్తి(జిడిపి) పెరుగుదలలో పాడి, కోళ్ల పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇది ప్రజల జీవనోపాదులను పెంపొందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, ఎన్నో కుటుంబాలను పేదరికం నుంచి విముక్తి కలిగించేందుకు పశు సంవర్ధక శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచి రైతులకు అధిక ఆదాయాన్ని పెంచే విధంగా మరింత కృషి చేయాలన్నారు. ఆ దిశగా పశుపోషకులను ప్రోత్సహించాలని, వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పశువుల్లో ఆరోగ్య సమస్యలు సంభవించకుండా ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జబ్బు పడిన పశు వులకు వైద్యం చేసి రక్షించడం ద్వారా రైతులకు పరోక్షంగా జీవనోపాధిని అందించిన వారవుతారని పేర్కొంటూ వైద్యులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు



మెరుగుపరుచుకోవాలని సూచించారు. పాడి పరిశ్రమను విస్తరించుకునే ఆసక్తిగల వారిని గుర్తించి డిఆర్డిఎ పిడి దృష్టికి తీసుకురావాలని, తద్వారా అట్టివారికి ఉన్నతి, స్త్రీనిధి, పీఎంఈజీపి వంటి పథకాల ద్వారా రాయితీలతో కూడిన రుణాలను అందించి పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూతనందిస్తామన్నారు. తుపాను సమయంలో సమర్థంగా పని చేశారు. మొంథా తుపాను సమయంలో పశువులకు స్వల్ప నష్టం మినహాయించి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లకుండా క్షేత్రస్థాయిలో ఉండి సమర్థంగా పని చేశారని కలెక్టర్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా సరైన సమయంలో స్పందించి నాగాయలంక మండలం పాత ఉపకాలిలంకలో గొర్రెల కాపరులు, జీవాలను రక్షించడంలో పశు వైద్యురాలు మౌనిక, శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు నాగభూషణం, శ్రీనివాసరావు, డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, మత్స్య శాఖాధికారి అయ్యా నాగరాజా, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**

**కొండపల్లిలో మెడికల్ క్యాంప్ పరిశీలించిన ఎమ్మెల్యే**





**ఇబ్రహీంపట్నం, నవంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పాత వెంకటేశ్వర థియేటర్ వద్ద ఉన్న అనుమోలు కన్వెన్షన్ హాల్ వద్ద డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీటీపీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని, వైద్యులను వివిధ పరీక్షల గురించి వాకబు చేశారు. శిబిరానికి వచ్చిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. గ్రామ పెద్దలను,స్థానికులను పలకరించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

**పేదల ఆర్థిక ప్రగతే పి-4 లక్ష్యం**

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్** పేదల ఆర్థికస్థితిని మెరుగు పర్చడమే పి-4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. పి-4 కార్యక్రమంలో కొండపల్లిలో 10 కుటుంబాలకు రూ.80 వేల విలువైన సామాగ్రి, నగదును ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ దార్శనికులు సీఎం చంద్రబాబు గారి ఆలోచనలో నుంచి పి-4 ఉద్భవించిందన్నారు. సంపద కలిగిన కుటుంబాలు అట్టడుగున ఉన్న కుటుంబాలకు అండగా నిలబడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు.

## కైకలూరులో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**కైకలూరు నవంబర్ 6 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా కైకలూరులో ఈరోజు గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన వైద్యసహాయం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.మొత్తం 10 మంది లబ్ధిదారులకు రూ. 5,73,272/- మొత్తాన్ని ప్రభుత్వం తరఫున మంజూరు చేశారు.లబ్ధిదారుల వివరాలు:కోడూరు గ్రామం: వేమూరి శ్రీ రమాదేవి ?1,21,329/కైకలూరు గ్రామం: గునుపురం వెంకటేష్ ?1,02,979/వదర్లపాడు గ్రామం: దండే రాజు కుటుంబ సభ్యులు ?79,406/గొల్లగూడెం (పోతుమర్రు పంచాయతీ): బొర్రా కనకలక్ష్మి ?68,463/కానుకొల్లు గ్రామం: గొర్ల వీరమ్మ ు ?56,309/అయ్యవారు ద్రవరం గ్రామం: కుంచె చింతాలు ?35,786/భుజబలపట్నం గ్రామం: నడింపల్లి రామరాజు ?30,600/పెనుమాకలంక గ్రామం: బలే రాంబాబు ?30,000/పేరూరు గ్రామం: అవనపు పద్మావతి ?25,000/సొనారుద్రవరం గ్రామం: అలజింగి పార్థు నాగసాయి ?23,400/ఈ సందర్భంగా డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, "ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం సహాయనిధి ఇందుకు నిదర్శనం" అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు లబ్ధిదారులను అభినందించారు.

## సోషల్ మీడియా మోసాలకు జాగ్రత్తగా ఉండాలి: ఎస్ఐ లక్ష్మారెడ్డి

**హుస్నాబాద్ నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోషల్ మీడియా మోసాలకు జాగ్రత్తగా ఉండాలని హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి అన్నారు. హుస్నాబాద్‌లోని సి.వి. రామణ్ హైస్కూల్‌లో గురువారం సైబర్ అవేర్‌నెస్, యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్, రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో జరుగుతున్న ఆర్థిక, వ్యక్తిగత మోసాల పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లను క్లిక్ చేయరాదని హెచ్చరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## పామూరు సీఐ మాకినేని ని మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని




**కనిగిరి నవంబర్ 6 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మాకినేని శ్రీనివాసరావును గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి, కనకదుర్గ అమ్మవారి పట్టు వస్త్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వారు సీఐతో పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. పామూరు పట్టణంలో ప్రధాన సమస్య ట్రాఫిక్ ను నియంత్రించాలని, హైవేపై జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు కృషి చేయాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ మాకినేని శ్రీనివాసరావును దారపనేని, బైరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యపై పూర్తి సమాచారాన్ని సేకరించి త్వరలో ట్రాఫిక్ సమస్యను నియంత్రిస్తానని హామీ ఇచ్చారు. సీఐ ని సన్మానించిన వారిలో మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు యరశింగు రాయుడు పాల్గొన్నారు.

## పాల లారీ దెబ్బకి నిత్యం ట్రాఫిక్ జాం...

**పొద్దెక్కే వేళయందు క్లాత్ బజార్ వైపు ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు మందకొడిగా విధులు నిర్వాహణ....**



**గుంటూరు నవంబర్ 6 ( వార్తాప్రభ ప్రతినిధి):-** ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నాజ్ సెంటర్ నుంచి కొత్తపేట క్లాత్ బజార్ మీదుగా మూడు వంతెనల వైపుకు వెళ్ళే మార్గమందు రైలుపేట డాక్టర్ హనుమంతరావు హాస్పిటల్ సర్కిల్ వద్ద పాలవిక్రేయ అంగడి ఉండటం వల్ల సంఘం డెయిరీ నుండి పాలు, పాలు పదార్థాలు తీసుకొని వచ్చే లారీ ఒక పద్ధతి అంటూ లేకుండా రోడ్డుకు అడ్డదిడ్డంగా నిలుపుదల చేసి వారి అవ్వాను నిర్భయంగా కొనసాగించుకుంటూ పాలు తో పాటు పాల పదార్థాలు దిగుమతి చేసే సమయమందు ట్రాఫిక్ కు అడ్డగోడగా ఏర్పడి వెళ్ళటానికి ఎటు దారిలేక ట్రాఫిక్ బారుగా స్తంభించి పోవటం వల్ల మండుటెండలో రావాణాన్ని కొనసాగించే రావాణా దారులు చెమట బారినపడి ఉక్కిరిబిక్కిరి అవుతూ... భగవంతుడా ఇలాంటి ఖర్మ దాపరించిందంటూ నెత్తి నోరు కొట్టుకొంటూ ఈస్ట్ ట్రాఫిక్ పోలీసుల పని తీరుపై కారాలు మిరియాలు నూరుతున్నారు. కొత్తపేట క్లాత్ బజారులో నిత్యం ఎదురౌవుతున్న ట్రాఫిక్ ఎద్దడిపై సంబంధిత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్: అయిన ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులు సహృదయంతో స్పందించి నత్తనడక విధులను విడనాడి నిత్యం ట్రాఫిక్ స్థంభిస్తున్న క్లాత్ బజారు వైపు ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ విధుల నిర్వాహణను ఉధృతం చేసి ప్రజా సుఖ రావాణా సజావుగా సాగేందుకు తమవంతుగా కృషి చేసి దోహదపడగలరని వాహనదారులు ఆకాంక్షిస్తున్నారు .

## సంచార జాతులకు ఆధార్ గుర్తింపు కార్డులు.



**మచిలీపట్నం నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గిరిజన బిడ్డలంతా చదువుకుని ఆర్థికంగా పురోగతి సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు గిరిజన సంక్షేమ శాఖ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో స్థానిక ముస్తా ఖాన్ పేట దేవుని తోట వద్ద గల గిరిజన కాలనీ నందు ఆధార్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధార్ కేంద్రానికి విచ్చేసిన డిఆర్ఓ చంద్రశేఖర రావు మాట్లాడుతూ ఆర్థిక ప్రగతికి ఆధార్ నమోదు తప్పనిసరి అని అత్యంత వెనుకబడిన యానాదులకు ఆధార్ నమోదు కు గిరిజన సంక్షేమ శాఖ చేస్తున్న కృషిని ప్రశంసించారు ఆధార్ క్యాంపులు వినియోగించుకుని గిరిజనులు అంతా తప్పనిసరిగా ఆధార్ నమోదు కావాలని ఆధార్ నెంబర్ వచ్చిన తదుపరి సంక్షేమ కార్యక్రమాల అమలు చేపడతామని తెలిపారు గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి మాట్లాడుతూ జిల్లాలో 9 మండలాల్లో ఆధార్ సేవలను అందజేస్తున్నామని జిల్లా వ్యాప్తంగా గిరిజనులందరూ ఆధార్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర రావు స్థానిక యానాది విద్యార్థులకు క్యారం బోర్డ్, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీ గంగానమ్మ సంబర మహోత్సవ వేడుకలు...



**గుడ్లవల్లేరు:నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దశాబ్దాల చరిత్ర కలిగిన గుడ్లవల్లేరు శ్రీ గంగానమ్మ అమ్మవారి సంబర మహోత్సవాల వేడుకలను శుక్రవారం నుంచి మూడు రోజులు పాటు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని గురువారం ఆ దేవస్థాన అభివద్ధి కమిటీ వారు విలేకరులకు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు అమ్మవారి సంబరాల్లో పాల్గొని...తల్లిని దర్శించుకుని ప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరారు.

# పేద వర్గాల నేత నవీన్ యాదవ్ విజయం తథ్యం.

**గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం అధ్యక్షులు బోయిని వెంకటేష్ యాదవ్**







**జూబ్లీహిల్స్ ,నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం అధ్యక్షులు ముచ్చెర్ల శ్రీశైలం యాదవ్ ఇంటివద్ద జూబ్లీహిల్స్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ ని యాదవ సంఘం గ్రేటర్ హైదరాబాద్ కమిటి అధ్యక్షులు బోయిని వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో కలసి మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ పేదల, బడుగు వర్గాల యువ నేత నవీన్ యాదవ్ విజయం తథ్యం మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఉపాధ్యక్షులు సల్లా ఆనంద్ యాదవ్, కోశాధికారి సల్లా శ్రీ శైలం యాదవ్ తో పాటు నాయకులు నేతుల దుర్గా ప్రసాద్ యాదవ్,గెల్లవేయిన అశోక్ యాదవ్,మొగిలి రవి యాదవ్ ,బోయిని సురేందర్ యాదవ్,గెల్లవేయిన రవి యాదవ్ మరియు యాకత్ పుర నియోజకవర్గ అధ్యక్షులు కన్నెబోయిన దేవేందర్ యాదవ్ మరియుయాదవ సంఘం జూబ్లీహిల్స్ నియోజకవర్గం కమిటీ సభ్యులు హాజరైనారు.

# అంతరిక్షంలో నివాస వ్యవస్థల నిర్వహణ...

**ఎస్.డి.ఎస్.సి. షార్, ఇస్రో మాజీ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ ప్రసాద్**



**గుడ్లవల్లేరు:నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంతరిక్షంలో మనుషులు ఎలా జీవిస్తారు... ఆహారం, నీరు, ప్రాణవాయువు, నివాస వ్యవస్థల నిర్వహణ వంటి అంశాలను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో ఎస్.డి.ఎస్.సి. షార్, ఇస్రో మాజీ డైరెక్టర్, విజ్ఞాన్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ పద్మశ్రీ డాక్టర్ ఎం.వై.ఎస్.ప్రసాద్ వివరించారు. శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఆయన వివరి సంవత్సర ఇంజనీరింగ్ విద్యార్థినీ, విద్యార్థుల ఉద్దేశిస్తూ 'అంతరిక్ష కేంద్రాలు, అంతరిక్ష జీవనం' అనే అంశంపై మాట్లాడారు. భూమి చుట్టూ ఉన్న వివిధ రకాల కక్ష్యల గురించి వివరించారు. వాటి గమ్యము, తీరును ఉద్దేశిస్తూ మానవ అంతరిక్ష ప్రయాణ దశలు, అంతరిక్ష కేంద్రాలు, వాటి నిర్మాణానికి కారణమైన కీలక అంశాలను విశదీకరించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ నిర్మాణ రూప కల్పన నేపథ్యంలో నిగూఢమైన సాంకేతిక అంశాలను కళ్ళకు కట్టినట్లు లఘు చిత్రాల ద్వారా వివరించారు. అంతరిక్షంలో జరిగే క్రిటికల్ రిపేర్ స్పేస్ వాక్స్ గుర్తి తెలిపారు. అంతరిక్ష కేంద్రాలు వాటిని గురించి అంశాలు ఇంజనీరింగ్ విద్యాశాఖలలో ఎంతో ముఖ్య భూమిక వహిస్తాయని ఆయన తెలిపారు. అంతరిక్ష శోధన పరిశోధన అంశాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అధ్యక్షతన డాక్టర్ ప్రసాద్‌తో జరిగిన ముఖాముఖి చర్చా సమావేశంలో కళాశాల డైరెక్టర్, డైరెక్టర్ల్ వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్స్ పాల్గొన్నారు. అనంతరం ఆయనకు ఘన సన్మానం చేసి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కరుణ కుమార్, డైరెక్టర్ పి.సిద్ధయ్య, యాజమాన్య సహాయిదారు డాక్టర్ పి.రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎకడమిక్స్ డాక్టర్ ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, పి.జి.సి.ఆర్.డి డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్.ఎన్.ఆర్.వి.ప్రసాద్, ఏ.ఎస్.ఏ డైరెక్టర్ డాక్టర్ ఎం.కామరాజు, కన్వీనర్లు డాక్టర్ ఎం.బాబూరావు, డాక్టర్ ఎన్.రాజేశ్వరి, వివిధ విభాగాధిపతులు, మెంటర్స్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి

**13.75 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి**

**భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలి**

**రక్షణ పెంపుదలకు మరింత కృషి అవసరం**

**మైనింగ్ తో పాటు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయాలి**

**ఏ ఒక్క పని పెండింగ్ లో ఉండకూడదు**

**పనితీరులో అలసత్వాన్ని సహించేది లేదు**

**అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో ప్రత్యేక సమీక్షలో సీఎండీ ఎన్. బలరామ్**




**హైదరాబాద్ : నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్ధ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లకు పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లతో పాటు అన్ని ఏరియాల్లోని జనరల్ మేనేజర్లతో విడివిడిగా సమావేశమై ఏరియాల వారీగా ఉత్పత్తి, రవాణా వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యానికి గాను రోజుకు రెండు లక్షల నలభై వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించాలని ఆయన పిలుపునిచ్చారు, అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాల్సి ఉంటుందని ఆదేశించారు. రక్షణ తో కూడిన ఉత్పత్తి కోసం అందరూ సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు.సింగరేణి సంస్థ వివిధ వ్యాపార విస్తరణ చర్యలు తీసుకున్నప్పటికీ ప్రధాన వ్యాపారం బొగ్గు ఉత్పత్తి కనుక దీని మీద అందరూ శ్రద్ధ పెట్టాలన్నారు. మైనింగ్ తో పాటు పర్సనల్, రక్షణ, తదితర అధికారులు కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్ లో లేకుండా అన్ని పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తుండాలన్నారు. నిబంధనల ప్రకారం ఏ ఏ అధికారికి లేదా ఉద్యోగికి ఏ అవకాశాలు రావాలో అవి వారు పొందే విధంగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని, కానీ గత ఏడాది దురదృష్టవశాత్తు మూడు మరణాలు సంభవించాయని, ఈ ఏడాది ఒక్క మరణం కూడా జరగకుండా ప్రమాదాలను నివారించడానికి అందరు అధికారులు కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయన సమీక్ష నిర్వహించారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో వచ్చే మార్చి కల్లా కనీసం ఆరు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనులకు ఇంకా సాధించవలసి ఉన్న అవసరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ ఏడాది మొత్తం నాలుగు గనులు ప్రారంభించుకోవాలన్నారు. ఇప్పటివరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాత్రమే ఏరియాల జనరల్ మేనేజర్లతో నెలవారి సమీక్ష కార్యాక్రమాలను నిర్వహించిన ఛైర్మన్ ఈసారి ప్రత్యక్షంగా అన్ని ఏరియాల జీఎంలను సమావేశానికి రప్పించి సంబంధిత డైరెక్టర్లు, వివిధ కార్పోరేట్ విభాగాల జీఎంల సమక్షంలో సుదీర్ఘంగా, కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాల అవసరాలకు సంబంధించిన కొన్ని నిర్ణయాలు అప్పటికప్పుడే తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, ఎం. తిరుమల రావు, ఈడి కోల్ మూమెంట్ బి. వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగేన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్ ఇంకా వివిధ కార్పోరేట్ విభాగాల జనరల్ మేనేజర్లుప్రత్యక్షంగానూ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని బీసీల మౌన దీక్ష





**జవహర్ నగర్, నవంబర్ 06:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన మౌనదీక్షల పిలుపు మేరకు జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయించాలని లక్ష్యంతో జవహర్ నగర్ బీసీలు మౌన దీక్షను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ కుల సంఘాల ఛైర్మన్ కుందారం గణేష్ చారి, జవహరి నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేకల అయ్యప్ప , వివిధ కుల సంఘాల అధ్యక్షులు మాట్లాడుతూ వచ్చే శీతాకాల సమావేశాల్లో 42% రిజర్వేషన్లు కేటాయిస్తూ బీసీ బిల్లును అమలు పరచడానికి తెలంగాణలో ఉండే పార్లమెంటుసభ్యులందరూ కృషి చేయాలని , మరియు బీసీలకు మద్దతుఇయ్యనియెడల వారి ఇండ్ల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్, శ్రీరాములు ,జవహర్ నగర్ బీసీల ఐక్యవేదిక కన్వీనర్లు మారోజు సోమాచారి, వెంకటాచారి, పాక దేవేందర్ బెస్త, రేగోటి సురేష్,శనిగారంనరసింహ, కాసోజు యాకచారి, నర్ర మహేష్, కేకే చారి, కే రాజు యాదవ్,బీసీ కుల సంఘాల అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొండలల్ ముదిరాజ్, మరియు ముదిరాజ్ నరసింహ, వడ్డెర సంఘం అధ్యక్షులు మల్లేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు భాస్కరరావు, యాదవ సంఘం అధ్యక్షులు అశోక్ యాదవ్, గౌడ సంఘం నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్ ,విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ సలహాదారుడు బాషపల్లి రమేష్ చారి, మారోజు రమేష్ బాబు,పిన్నోజు సుధాకర్ చారి, శ్రీరామదాసు రమణ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కాసోజు రమేష్ చారి, పుల్లయ్య చారి, రజక సంఘం జనరల్ సెక్రెటరీరాములు,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వెంకటేష్ , కురుమ సంఘ అధ్యక్షులు సిద్దేశ్వరులు, గౌడ సంఘం నాయకులు పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండో రోజూ కొనసాగిన ఏసీబీ దాడులు



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 6 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రెండో రోజు గురువారం దాడులు కొనసాగించాథు. రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు ఏకకాలంలో బుధవారం మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే! అర్ధరాత్రి వరకు సోదాలు చేశారు. మరుసటి రోజు సోదాలు కొనసాగించారు. ఏసీబీ దాడులతో బుధ, గురువారాల్లో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఇబ్రహీంపట్నం ఇన్ చార్జి సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ వద్ద అనధికారికంగా ఉన్న రూ.74600 నగదును స్వాధీనం చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల కోసం ఎంతెంత వసూలు చేస్తున్నారు?ఈ అవినీతిలో రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారుల పాత్రపై కూడా ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. స్లాట్ బుకింగ్ నుంచి రిజిస్ట్రేషన్ వరకు ప్రైవేట్ వ్యక్తులు కీలకంగా పనిచేస్తున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అలాగే దస్తావేజు లేఖరుల వివరాలు సేకరిస్తున్నారు. సుదీర్ఘ కాలంగా పనిచేస్తూ లొసుగులు తెలిసిన దస్తావేజు లేఖరులు తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్లు చేయిస్తున్న విషయంపై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ఫోన్లు సీజ్ చేసి విచారిస్తున్నారు. ఈ కార్యాలయంలో ఆరుగురు ప్రైవేట్ వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్నారని, ఇందులో ఒక మహిళ కీలకంగా రిజిస్ట్రేషన్ల వ్యవహారాలను చక్కబెడుతున్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు మాట్లాడుతూ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ రికార్డులను కూలంకుషంగా పరిశీలిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్లు కోసం వచ్చే ప్రజలు లంచం ఇవ్వకుండా పని చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా లంచం అడిగితే ఏసీబీకి సమాచారం అందించాలని కోరారు. మరోవైపు ఏసీబీ సిబ్బంది అవినీతిని అంతం చేద్దాం.. అభివృద్ధికి పాటుపడదాం.. లంచం అడిగినా.. అవినీతికి పాల్పడినా టోల్ ఫ్రీ నెంబర్ 1064కు కాల్ చేయండి అంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం గోడలపై పోస్టర్లు అంటించారు. తనిఖీల్లో ఏసీబీ డీఎస్పీతో పాటు సిబ్బంది ఉన్నారు.

# 7న పోలవరం అథారిటీ సమావేశం

**హైదరాబాద్: నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) 17వ సమావేశం నవంబర్ 7వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్లోని సెంట్రల్ వాటర్ కమిషన్ హాల్లో పీపీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల నీటిపారుదల శాఖల అధికారులు, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రతినిధులు కూడా హాజరు కానున్నారు. పీపీఏ మెంబర్ సెక్రటరీ ఎం. రఘు రామ్ ఇప్పటికే సభ్యులకు అజెండాను అందించారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారులు పోలవరం ప్రాజెక్టు పురోగతి, 2025-26 వర్కింగ్ సీజన్ యాక్షన్ ప్లాన్పై వివరించనున్నారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ సంబంధిత ప్యాకేజీల పురోగతి, తాజా పరిస్థితులపై చర్చించనున్నారు. కన్స్ట్రక్షన్ స్టేజ్ కోసం త్రిసభ్య కమిటీ రూపొందించిన ఎంవో ను ఈ సమావేశంలో ఆమోదించనున్నారు. కాగ్ ఆడిట్ అభ్యంతరాల నేపథ్యంలో 41.15 మీటర్ల నీటి నిల్వకు సంబంధించిన మార్పులు చేర్పులు చేసి కేంద్రం ఆమోదానికి పంపనున్నారు.

**అంతర్రాష్ట్ర వివాదాలు, కార్యాలయ మార్పు** : పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ హెడ్క్వార్టర్స్ను రాజమండ్రి (బొమ్మూరు)కు షిఫ్ట్ చేసే అంశంపై కూడా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే ప్లానింగ్ అండ్ కన్స్ట్రక్షన్ ఆఫీసు రాజమండ్రి నుంచి పని చేస్తుండగా, భవిష్యత్తులో ఆ కార్యాలయాన్ని అమరావతికి తరలించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణతో అంతర్రాష్ట్ర వివాదాలు, సబ్మెర్జెన్స్, డ్రైనేజీ కంజెషన్, భద్రాచలం-మణుగూరు ప్రొటెక్షన్ వంటి అంశాలపై కూడా చర్చించనున్నారు. అలాగే, 27 కొత్త పోస్టుల (18 రెగ్యులర్ ం 9 ఔట్సోర్సింగ్) నియామకాలకు ఆమోదం తెలుపనున్నారు.

# నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీ

***దగదర్తిలో మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ చిత్రపటాలకు నివాళులు అర్పించిన మంత్రి లోకేష్***

***కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి***

***మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి అండగా నిలిచి రాజకీయంగా పైకి తీసుకువస్తామని హామీ***



**దగదర్తి: నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీనే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుని కుమారుడు భానుచందర్ చిత్రపటాలకు పూలదండ వేసి మంత్రి నారా లోకేష్ నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కానీ కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీకే బలమైన కార్యకర్తలు ఉన్నారు. ఆ పసుపు జెండా చూస్తేనే తెలుగుదేశం కార్యకర్తలకు ఒక ఎమోషన్. మొన్నటి మహానాడులో కూడా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు, నేడూ, ఎప్పుడూ కార్యకర్తలకు అండగా నిలబడేది తెలుగుదేశం పార్టీ. 2014లో కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధి ఏర్పాటుచేశాం. ఇప్పటికే కార్యకర్తల సంక్షేమం కోసం రూ.135 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. అంతేకాకుండా గతంలో ఫ్యాక్షన్ దాడుల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లల కోసం హైదరాబాద్ లో ఓ మోడల్ స్కూల్ ఏర్పాటుచేసి కార్పోరేట్ విద్య అందిస్తున్నాం. అందులో చదువుకున్న వారు ప్రయోజకులుగా మారారు. నా యువగళం పాదయాత్రలో కూడా కళ్లారా చూశా. ఆనాడు ప్రభాకర్ అన్నను వారి పిల్లల ముందే నరికి చంపితే.. పిల్లలను పార్టీ చదివించింది. వారు డెలాయిట్ లో, యాక్సెంచర్ కంపెనీల్లో పనిచేసే పరిస్థితి.

**క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు మాలేపాటి సుబ్బానాయుడు గారు** సుబ్బానాయుడు అన్న ఈ రోజు మన మధ్య లేరు. మనం ఆయన్ను కోల్పోయాం. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు సుబ్బానాయుడు గారు. నేను ప్రత్యక్ష రాజకీయాల్లోకి 2013లో వచ్చాను. సుబ్బానాయుడు గారు నాకు దగ్గరగా ఉండేవారు. ఆయనతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుకునే వాళ్లం. మొన్న కేబినెట్ మీటింగ్ లో ఉన్నప్పుడు సుబ్బానాయుడు అన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని సమాచారం తెలిసిన వెంటనే వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించాను. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు చెప్పాను. ఆయన్ను కోల్పోవడం చాలా బాధాకరం. అది చూసి భానుని కూడా తెలుగుదేశం పార్టీ కోల్పోవడం చాలా బాధాకరం. రాష్ట్రంలో, నియోజకవర్గంలో బలమైన నాయకుడిని కోల్పోయాం.

# చంద్రన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

**ఛైర్మన్ కు వినతిపత్రం సమర్పించిన కాలనీవాసులు**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 06(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి కిల్లా రోడ్డు లో విస్తరణ భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి గతంలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. ఇప్పటివరకు మౌలిక సదుపాయాలు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే కనీసం వసతులు కల్పించాలని కోరుతూ కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబుకు వినతిపత్రం సమర్పించారు కాలనీవాసులు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ భారీ వర్షాలకు ఇళ్లలోకి నీరు చేరుతుందని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, రోడ్లు కూడా రవాణాకు అనుభవంగా లేవని వెంటనే మున్సిపల్ ఛైర్మన్ తమకు వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుమార్, రామయ్య,రామారావు, ఉపేంద్ర,లక్ష్మయ్య స్థానికులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్





**విజయవాడ, నవంబర్ 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ గురువారం విజయవాడ, రామవరప్పాడులో రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణం ద్వారా కార్డుదారులకు అందుతున్న సేవలు, సరుకులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం రామవరప్పాడులో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టిక ఆహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్న తీరును పరిశీలించారు. చిన్నారుల మేధో వికాసానికి నిర్దేశించిన పాఠ్య ప్రణాళికను కచ్చితంగా అమలు చేసేలా, ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సకాలంలో నాణ్యమైన సరుకులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు.

# చర్మకారుల సమస్యలపై లోకేష్ కు వినతి



**మంగళగిరి, నవంబర్ 6:(వార్తా ప్రభ ప్రతినిధి)** మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈనెల నాలుగో తేదీన జరిగిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ప్రజా దర్బార్లో చర్మకారుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బుల్లా రాజారావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుల్లా మాట్లాడుతూ మంత్రి లోకేష్ ను కలిసిన ఫోటో అందడం ఆలస్యం కావడంతో మంత్రి లోకేష్ కు విన్నవించుకున్న సమస్యలను మీడియాకు గురువారం విడుదల చేయడం జరుగుతుందన్నారు. లిడ్ క్యాప్ కు 300 కోట్ల రూపాయలు మంజూరు చేసి, 300 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని, రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో లెదర్ పార్కులు నిర్మించాలని, రాష్ట్రములోని చర్మకారులు, డప్పు కళాకారులకు రెండు లక్షల రూపాయలు రుణం మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, చర్మకారుల సమస్యలపై సుమారు నాలుగు దశాబ్దాల నుంచి పనిచేస్తున్న తనకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని, ప్రధానమంత్రికి సిఫార్సు చేయాలని మంత్రి లోకేష్ కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొనడం జరిగిందన్నారు. తమ వినతికి మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని బుల్లా అన్నారు.



ఉంగుటూరు మండలంలోని ముక్కపాడు గ్రామానికి చెందిన బొప్పన రాజేంద్ర ప్రసాద్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురికాగా అయన గృహానికి వెళ్లి క్షేమ సమాచారం అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించిన గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ **వార్తే ప్రభ,గన్నవరం**

## పేదల హక్కులు.. సమస్యల పరిష్కారం కోరుతూ జాతీయ స్థాయిలో గళం వినిపిస్తా..

- ముస్లిం ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా 'షేక్ సయ్యద్'



**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఆల్ ఇండియా దళిత్ పస్మాంద ముస్లిం ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడిగా షేక్ సయ్యద్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఫకీర్ జహాంగీర్ పాషా బుధవారం జడ్చెర్లలోని తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫకీర్ జహాంగీర్ పాషా మాట్లాడుతూ షేక్ సయ్యద్ ఎన్నాళ్లుగానో వెను కబడిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేస్తున్నారు. సంఘం లక్ష్యాలు, ఉద్యమ స్ఫూర్తి, సామాజిక సేవ రంగంలో ఆయన నాయక త్వం కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. కొత్తగా నియమితులైన జాతీయ అధ్యక్షుడు షేక్ సయ్యద్ మాట్లాడుతూ ఈ బాధ్యత నాకు గౌరవంగా, సేవ చేసే అవకాశంగా భావిస్తున్నాను. పేదల హక్కులు, వెనుకబడిన వర్గాల సమస్యలు, సామాజిక న్యాయం కోసం జాతీయ స్థాయిలో గళం వినిపిస్తా... న్యాయం, నిజాయితీతో పనిచేస్తాను అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లోని గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన షేక్ సయ్యద్ గతంలో ఆంధ్రప్రదేశ్ సంచార ముస్లిం ఫైనాన్స్ కార్పొరే షన్ చైర్మన్‌గా సేవలందించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శు లు, నాయకులు, స్థానిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామియే శరణం అయ్యప్ప స్వామి వారి పడిపూజ మహోత్సవ ఆహ్వానము..



**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** గుడివాడ మండల పరిధిలోని బొమ్ములూరు గ్రామములోని శ్రీ సోమేశ్వరస్వామి వారి దేవస్థానము నందు ఈనెల 9వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు గురు స్వామి మట్టా లక్ష్మణరావు ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి వారి పడిపూజ మరియు అన్న సమారాధన జరగునని తెలియజేశారు. ఎక్స్ అఫిషియో వంశపార్యంపర్య అర్చకులు యడవల్లి పాండుబాబు పర్యవేక్షణలో మరియు అర్చక వైభవ రత్న భారతుల రమణమూర్తి ల సమక్షములో శ్రీ గణపతి సోమేశ్వర అయ్యప్ప భక్త బృందం గురు స్వామి లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరుగును. కావున సకల మాలాధారులు మరియు యావన్మంది భక్తులు ఈ పడిపూజా కార్యక్రమమునకు విచ్చేసి స్వామి వారి అనుగ్రహమునకు పాత్రులు కాగాలరని కోరుచున్నారు.

## పీఆర్ బాలికోన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ




**కాకినాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక పీఆర్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు సీఎస్ఆర్ విధుల్లో భాగంగా ఐడీబీఐ బ్యాంకు ఆధ్వర్యంలో కంప్యూటర్లు, బల్లలు, కుర్చీలు బహుకరించారు. గురు వారం పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఐడీబీఐ బ్యాంకు విశాఖపట్నం రీజనల్ హెడ్ కన్వాడెబ్ దాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ముచ్చటించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల కింద ఇప్పటికే విద్యార్థుల విద్యకోసం అనేక పాఠశాలలకు కంప్యూటర్లు అందచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐడీబీఐ కాకినాడ శాఖ మేనేజర్ పట్నాల ప్రేమ్ శరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సుమారు. రూ.35వేలతో క్రీడాకిట్లు అందజేసిన మంత్రి వర్యులు

- మాట ఇచ్చారంటే తప్పక చేస్తారంతే ఆయనే మంత్రి వర్యులు కొలుసు పార్థసారధి
- విద్యార్థుల కళ్ళలో ఆనందం




**నూజివీడు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** గత కొన్ని వారాల క్రితం రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యుల కొలుసు పార్థసారధి నూజివీడు పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో పర్యటించగా కొంత మంది విద్యార్థులు మంత్రివర్యులను కలిసి మాకు ఆడుకోవడానికి కొన్ని క్రీడా పరికరాలు కావాలని కోరగా త్వరలో అందజేస్తానని మాట ఇచ్చిన మంత్రి మాట ప్రకారం క్రికెట్ కిట్, యోగా కిట్, బ్యాట్మెంట్ కిట్లు ఇలా పలు రకాల క్రీడలకు కావలసిన కిట్లు తమ సొంత నగదు రూ.35వేలు వెచ్చించి విద్యార్థుల కు తమ సిబ్బంది ద్వారా అందజేసారు. కిట్లు అందుకున్న విద్యార్థులు ఉపాధ్యాయులు తమ ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దీపోత్సవం జ్వాలాతోరణం మరియు పంచహారతులు...




శ్రీ వీరాంజనేయ సన్నిధిలో జ్వాలాతోరణం పూజ చేస్తున్న ఆలయ ఈవో యార్లగడ్డ వాసు -పద్మా దంపతులు

**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కార్తీక పౌర్ణమి సందర్భంగా బంటుమిల్లి రోడ్ లో ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానములో సాయంత్రం 6 గంటలకి దీపోత్సవం జ్వాలా తోరణం మరియు పంచ హారతులు వైభవంగా ఇవ్వటమైనది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ. యార్లగడ్డ వాసు -పద్మ దంపతులు పూజ చేసి జ్వాలాతోరణం వెలిగించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక స్వామి ఎడ్లపల్లి విజయభాస్కర్ శర్మ, పరమేశ్వరి శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్ధప్రసాద్ స్వీకరించి తరించినారు.

## జీవనోపాధి నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..

- గుడివాడ ఆర్డీవో కు వినతిపత్రం అందించిన వృద్ధుడు, కుటుంబ సభ్యులు..
- సంఘీభావంగా మైనార్టీ పెద్దలు మరియు సిపిఎం నాయకులు..



**గుడివాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** 60 ఏళ్లుగా తమ కుటుంబం జీవనోపాధి పొందుతున్న దుకాణాన్ని కొందరు వ్యక్తులు అర్ధరాత్రి ధ్వంసం చేసి, విలువైన వస్తువులు దోచుకెళ్ళారని 55 ఏళ్ల వృద్ధుడు అబ్దుల్ వహీద్ ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణంలో విలువైన కలప, పనిముట్లు చోరీ చేసిన వారిపై చర్యలు తీసుకొని, తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం కు కుటుంబ సభ్యులతో కలిసి వహీద్ గురువారం వినతిపత్రం అందజేశారు. సంఘీభావంగా పాల్గొన్న సిపిఎం నాయకులు, మైనార్టీ పెద్దలు, నిరుపేద వహీద్ కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ.. ఇంత దౌర్జన్యం జరిగిన పోలీసులు స్పందించకపోవడం దారుణమని ఖండించారు. అధికారులు, కూటమి ప్రభుత్వం బాధితుడు వహీద్ కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత వృద్ధుడు అబ్దుల్ వహీద్ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే కటారి సత్యనారాయణ సహకారంతో తన తండ్రి ఆర్మీ ఉద్యోగి అబ్దుల్ సమాద్ అప్పుడు పంట కాలవగా ఉన్న చింతల కాలువ పక్కన ఇరిగేషన్ స్థలంలో కార్పెంటర్ వృత్తి మొదలు పెట్టారన్నారు. తదనంతరం తను 60 ఏళ్లుగా అక్కడే పని చేసుకుంటు న్నామన్నారు. ఇరుగుపొరుగువారు డబ్బు ఖర్చు చేసి 508 పట్టాలు తెచ్చుకున్నారని తెలిపారు. ఇప్పుడు కొందరు తాము జీవనోపాధి పొందుతున్న స్థలాన్ని కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ పెట్టడానికి తమ పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబానికి జీవనోపాధి పోయి రోడ్డున పడ్డామన్నారు. దౌర్జన్యంగా తమ దుకాణాన్ని నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అజీజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వహీద్ కుటుంబానికి సంఘీభావంగా మైనార్టీ పెద్దలు సయ్యద్ మున్వర్, షేక్ సర్కార్, బీసీ సంఘాల నాయకులు మసిముకు ఝాన్సీ, ఫణి కుమార్, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యూరులో 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ పునః నిర్మాణం..!

- సామాజిక కార్యకర్త జంపాన ఫిర్యాదుతో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆదేశం
- త్వరలో పట్టణ వాసులకు తీరనున్న కరెంటు కష్టాలు



**తోట్లవల్లూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఉయ్యూరులో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం త్వరలో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ సీపీడీసీఎల్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి సూర్య సాయి ప్రవీణ్ ఆదేశాలతో త్వరలో నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ గురువారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉయ్యూరు నగర పంచాయతీలో నివసిస్తున్న ప్రజలకు విద్యుత్తు సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గంగూరు సబ్ స్టేషన్ పై ఆధార పడవలసి వస్తుందని, స్థానిక ప్రజలు విద్యుత్ అంతరాయంతో తీవ్ర అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. సమస్య పరిష్కారానికి 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషను ఉయ్యూరులో ఏర్పాటు చేయాలని గతంలో ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు. ఫిర్యాదును పరిశీలించిన ప్రభుత్వం 2022 బి23 సంవత్సరంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ ఆదేశాలు గత ప్రభుత్వంలో అమలు కాకపోవడంతో మరొకసారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. స్పందించిన విద్యుత్ శాఖ అధికార యంత్రాంగం త్వరితగతిన ఉయ్యూరులో 132/33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించిందన్నారు. వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారని, ఇప్పటివరకు నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి కే విజయనంద్ ఏపీ ట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్(విజిలెన్స్) జి సూర్య సాయి ప్రవీణ్ చందును ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం గుడివాడలో400 కెవి సబ్ స్టేషన్ నిర్మాణంలో ఉన్నదని అనంతరం 132 కెవి ఉయ్యూరు వరకు కొత్తగా ప్రతిపాదించబడిందని దీనిలో భాగంగా డబల్ సర్క్యూట్ లైన్ తో త్వరగా ఉయ్యూరులో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని అధికారులు తెలిపారని వివరించారు. దీంతో ఉయ్యూరు పట్టణవాసుల విద్యుత్తు అంతరాయం రానున్న కొద్దికాలంలో కనుమరుగు కానుందని ఆశాభావం శ్రీనివాస్ గౌడ్ వ్యక్తం చేశారు.

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**పెనుగంచిప్రోలు, నవంబర్ 6 (వార్తాప్రభ) :** "సర్వేంద్రియానం నయనం ప్రధానం ""ఆరోగ్యమే మహాభాగ్య" ఆరోగ్యవంతమైన వ్యక్తుల తోనే ఆనందమయ సమాజం వారితోనే అభివృద్ధి శారీరకంగా మానసి కంగా ఆరోగ్యంగా ఉంటేనే ఉత్సాహంగా ఉల్లాసంగా జీవించ గలం... కష్టపడగలం... జీవితాన్ని సాఫల్యం చేసుకొనగలం.... అనే ఉన్నత ఆశయంతో విలువలతో కూడిన వైద్య సేవలు అందించుచున్న జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందిస్తున్నారు. వెంకటాపురం పొన్నవరం గ్రామాల పరిధిలోగల వెంకటాపురం సచివాలయం వద్ద గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు పొందినవారు 340 మంది. వారిలో కంటి వైద్య సేవలు పొందిన వారు187 మంది. వారిలో కంటి లోపములో ఉండి కళ్ళజోడులు అవసరమైన వారు 126 మంది. త్వరలో ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కళ్ళజోడులు అందజేయబడునని తెలియజేసారు. చూపు మందగించి కంటి లోపము ఉండి శుక్లముల ఆపరేషన్ అవసరమైన వారు 35 మందికి, పొరలు12 మంది. వీరందరికీ రేపటి రోజున శంకర్ నేత్ర చికిత్సలయం విజయవాడ వారి వద్ద ఆపరేషన్క్కు నిర్వహించుచున్నామని నిర్వాహకులు తెలియజేశారు. జనరల్ వైద్య సేవలు పొందిన వారు 153 మంది, 340 మందికి రక్త, బిపి, షుగరు, హిమ గ్లోబి న్ పర్సంటేజ్ పరీక్షలు చేయబడి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేయబడినవి. ఈనాటి కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు, చింతల సీతారామయ్య, జిల్లేపల్లి సుధీర్, కమతం బ్రహ్మానందరావు, కన్నెటి వెంకటేశ్వరరావు, పగడం ఏసు పాదం, నల్లబోతు కిషోర్, కానూరు మహేష్, నలబోతు వెంకట నరసింహారావు, మట్ట గుంజ కోటేశ్వరరావు, పగడం పవవన్, తుమ్మలపల్లి నాగరాజు, కందిమల్ల శశిధ దొంగల గడ్డ నాగేశ్వరరావుర్, మాదాల గోపాల్ రావు, జొన్నల గడ్డ నాగేశ్వరరావు, ఫౌండేషన్ వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వివోఏలు, వివిధ హొదాల్లో ఉన్న గ్రామ నాయకులు పాల్గొని ఈ శిబిరానికి సేవలు అందించి న వారందరికీ జయప్రద ఫౌండేషన్ చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్కే కన్వెన్షన్ లో మహా పడిపూజకు శరవేగంగా ఏర్పాట్లు




**చల్లపల్లి/అవనిగడ్డ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** చల్లపల్లి మండలం మేకా వారి పాలెం లోని ఆర్కే కన్వెన్షన్ ఆవరణలో శనివారం నిర్వహించనున్న జ్యోతి స్వరూపుడు శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఆర్కే కన్వెన్షన్ అధినేత,రావెళ్ళ కృష్ణ సేవా సమితి చైర్మన్ ఉదయ్ కుమార్ గురుస్వామి తన 18వ శబరిమల యాత్ర సందర్భంగా శనివారం నుంచి రాత్రి వరకు ఆర్కే కన్వెన్షన్ ఆవరణలో 18 మెట్ల కలశపూజ , స్వామివారికి అష్టాదశ అభిషేకాలు, మహా పడిపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ . మధు నంబూద్రి గురుస్వామి పర్యవేక్షణలో పూజాకార్యక్రమాలు ,డప్పు శ్రీను గురుస్వామి, బాలాజీ గురుస్వాముల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు జరగనున్నాయి. మహా పడిపూజ కార్యక్రమానికి ఉభయ కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి రెండు వేల మంది అయ్యప్ప భక్తులు వస్తారన్న అంచనాలతో అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఇప్పటికే నిర్వాహకులు విస్తృత ప్రచారం కొనసాగిస్తున్నారు. నభూతో నభవిష్యతి అనే రీతిలో జరగనున్న స్వామివారి మహా పడిపూజ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర ,వాసంశెట్టి సుభాష్, అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్,ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు,తెదెపా రాష్ట్ర నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,యువ నాయకులు మండలి వెంకట్రామ్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. కార్యక్రమానికి ప్రముఖులు, భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శీ స్వామివారి మహా పడిపూజకు భక్తులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉదయ్ కుమార్ గురుస్వామి కోరారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో పాట్నా హైకోర్టు జడ్జి



**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ,మోపిదేవిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పాట్నా హైకోర్టు జడ్జి అభిషేక్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారి నాగపుట్టలో పాలుపోసి మొక్కుబడులు తీర్చుకున్న అనంతరం గర్భాలయంలో కొలువుదీరిన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి దేవస్థానానికి విచ్చే సిన అభిషేక్ రెడ్డిని ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధు సూదనరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

## కంకిపాడులో అవేర్నెస్ విత్ పీపుల్



**కంకిపాడు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులో శాసనసభ్యులు బోడె ప్రసాద్ పిలుపుమేరకు గ్రామంలోని బూత్ లు లో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గుండ బత్తుల వారి వీధి లో ప్రధానంగా డ్రైనేజీ పూడిక, చెత్త క్లీనింగ్, వాటర్ ట్యాప్ సమస్యలు మా దృష్టికి వచ్చాయని నాగేశ్వరరావు తెలిపారు. వెంటనే పంచాయతీ సిబ్బందిదికి సమాచారం ఇచ్చి సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు కాకుమాను రమేష్, వీరంకి శ్యాము, బూత్ కన్వీనర్ షేక్ బాజీ, నాయకులు నన్నా, రామారావు, శ్రీను భాష తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాల శిబిరంపై పోలీసుల దాడి




**తోట్లవల్లూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** కోడి పందాల శిబిరంపై పోలీసులు దాడులు జరిపారు. మండలంలోని దేవరపల్లి గ్రామ కృష్ణా నది తీరాన నిర్వహిస్తున్న కోడిపందాల శిబిరంపై ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గురువారం దాడి చేశారు. ఈ దాడుల్లో 23 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకోవటంతో పాటు రూ 17,300 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే రెండు కోళ్లు, 25 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అవినాష్ తెలియజేశారు.




గన్నవరం మండలంలోని సావరిగూడెం గ్రామానికి చెందిన తిరుమలశెట్టి సత్యనారాయణ సతీమణి తిరుమలశెట్టి కృష్ణాకుమారి ఇటీవల మరణించగా, గురువారం జరిగిన పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన గన్నవరం మాజీ శాసనసభ్యులు డా. వల్లభనేని వంశీ

-గన్నవరం,నవంబర్ 6 (వార్తాప్రభ) :

## శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రు.5 లక్షల 116/ విరాళం...



**పెనుగంచిప్రోలు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో మధిర వెళ్లే రోడ్డు లో పవిత్ర మునేటి ఒడ్డున నిర్మాణంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి, మరియు సహదేవతల ఆలయాల నిర్మాణానికి గ్రామానికి చెందిన మాదినేని త్రివిక్రమ్, నాగమణి దంపతులు ఐదు లక్షల 116 రూపాయలు విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు వాసిరెడ్డి బెనర్జీ కి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గింజుపల్లి రాములమ్మ, గింజు పల్లి లక్ష్మి, నిషిత్, హాన్విక, మాదినేని పవన్ మాధవి దంపతులు, ఆలయ ప్రధాన అర్చకులు రేలంకి భాస్కర శర్మ, వేమూరి పెద్ద బాబు, లగడపాటి వినయ్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు..

# నవీన్ యాదవ్ గెలుపు కోసం బిసి సంఘం నేతల ప్రచారం..

## -బి.సి.నేత భేరి రాంచందర్ యాదవ్.




**హైదరాబాద్,నవంబర్ 6 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం వ్యూహాత్మకంగా బి సి సంఘాల నాయకులు ఏకమై ఆయనకు మద్దతుగా ఎర్ర గడ్డ డివిజన్ లోని నేతాజీ నగర్ లో ప్రచారం చేశారు.యువకుడు, విద్యావంతుడు,. ముఖ్యంగా సుమారు ఇరవై సంవత్సరాలు గా జూబ్లీహిల్స్ ప్రాంతం లోని ప్రజలకి సుపరిచితుడు సేవా తత్పరుడు, బి.సి ముద్దు బిడ్డ నవీన్ యాదవ్ గెలుపు కోసం బి సి లు అంతా ఏకమై తమ ఓటు ను హస్తం గుర్తు కి వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి కీ, వీధి వీధి లో ఉన్న షాపులలో ఉన్న ఓటరుల ను ప్రసన్నం చేసుకుని పాంప్లిమెంట్ లు పంచుతూ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, బి. సి.నాయకులు పామ-ులేటి యాదవ్, గొర్రెల మేకల పెంపకం దార్ల సహకార సంఘాల వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, సినిమా ఆర్టిస్ట్ లక్ష్మినారాయణ యాదవ్, బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

# ఎంపీ కృష్ణ ప్రసాద్ వినతికి స్పందించిన కేంద్రమంత్రి

- కొన్ని కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.
- మీరు అడిగిన మరికొన్ని కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పూర్తి చేస్తాం.



**బాపట్ల,నవంబర్ 6 (వార్తాప్రభ) :** బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ లోక్‌సభలో 2025 ఆగస్టు 1న రూల్ 377 కింద ప్రస్తావించినబాపట్ల పార్లమెంటు నియోజకవర్గంలో కేంద్ర పథకాల క్రింద మత్స్య శాఖా అభివృద్ధి సమర్థవంతంగా అమలు చేయాలన్న అంశంపై కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమలు మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ స్పందించారు.మంత్రి తెలియజేసిన ప్రకారం బాపట్ల జిల్లా పరిధిలోని పరసవారిపాలెం గ్రామంలో రూ. 88.08 కోట్లు అంచనా వ్యయంతో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ పార్క్‌లో సముద్రశైవాల ఎస్ పార్క్, చేపలు%-%పీతల ప్రాజెక్టులు, అలంకార చేపల టెక్నాలజీ పార్క్, సముద్ర ఆహార ప్రాసెసింగ్ పార్క్, అలాగే ఎఫ్లూయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయబడనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పనులు ప్రారంభించిందన్నారు. ప్రతి సంవత్సరం మత్స్యకార కుటుంబాలకు నిషేధకాలంలో జీవనోపాధి, పోషకాహార సహాయం అందిస్తోందని తెలిపారు. అదనంగా, నాలుగు కొత్త ఉప్పునీటి హ్యాచరీలు, పది టన్నుల ఐస్ ప్లాంట్, డిసీజ్ టెస్టింగ్ ల్యాబ్, క్వాలిటీ టెస్టింగ్ ల్యాబ్ మరియు బాపట్ల జిల్లాలో 43 సాగర్ మిత్రలు నియమించబడ్డారని తెలిపారు. అలాగే, నిజాంపట్నం మరియు వాడరేవు ప్రాంతాల్లో రూ.750 కోట్ల వ్యయంతో రెండు కొత్త ఫిషింగ్ హార్బర్లు ప్రతిపాదించబడి, కేంద్ర ఆమోదం పొందాయని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ పథకానికి సంబంధించిన రుణాన్ని పొందలేదని కూడా వివరించారు. కేంద్ర ప్రభుత్వం మత్స్య రంగ అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు అందిన వెంటనే మరిన్ని ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# వృత్తి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

- రూ.20 లక్షలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు మిషన్ లు అందజేత
- ఇసుజు కంపెనీ ప్రతినిధులను అభినందించిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్.






**రామచంద్రపురం,నవంబర్ 6 (వార్తాప్రభ) :** విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలతోనే ఉన్నతమైన భవిష్యత్తు సాధ్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఓనో సుంగ్ (జపాన్) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్)కింద సమకూర్చిన మూడు అధునాతన %డీూ% 6 మిషన్లను బట్లపాలెం, ముక్తేశ్వరం, ద్రాక్షారామం పాలిటెక్నిక్ కళాశాలలకు ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా గురువారం అందజేశారు. రామచంద్రపురం ఉపాధి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇసుజు ప్రతినిధులు, ఉపాధి కార్యాలయం సీఈఓ రామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసంశెట్టి సత్యం మాట్లాడారు. రామచంద్రపురం నియోజవర్గంలో చదువుకుంటున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ తో పాటు, వారి ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇప్పటివరకు 29 జాబ్ మేళాలు నిర్వహించా మన్నారు. మంత్రి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ ప్రతినిధులు అందజేసిన ఈ మిషన్ల ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ను మెరుగుపరచుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ మాటను గౌరవించి మిషన్లు అందించిన కంపెనీ ప్రతినిధులను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ హామీ సూపర్ సిక్స్ లో భాగంగా 20 లక్షల ఉద్యోగాలు కల్పన దిశగా కృషి జరుగుతుందన్నారు. ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా మంత్రి స-ుభాష్ సూచనల మేరకు ఈ మిషన్లు అందించడం జరిగిందన్నారు. నియోజవర్గ ప్రజలు, యువత పట్ల బాధ్యత కలిగి మంత్రి సుభాష్ చేస్తున్న సేవలు అభినందనీయమని కంపెనీ ప్రతినిధులు ప్రశంసించారు. సమాజ సేవలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ బాసటగా నిలుస్తూ సేవలు అందించడం పట్ల కంపెనీ ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. తమ కంపెనీలో ఆంధ్రప్రదేశ్ నుంచి 83% మంది ఉద్యోగులు పనిచేయడం విశేషం అన్నారు. ఉద్యోగం, ఉపాధి, నిరుద్యోగ నిర్మూలన, కోసం నిత్యం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి సుభాష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు,పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, కవల నానాజీ, ఏసుదాస్, పాలిటెక్నిక్ కళాశాలల సిబ్బంది, ఉపాధి కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధి లో తల్లి తండ్రుల పాత్ర చాలా కీలకం




**గుంటూరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు తల్లి తండ్రులు -విద్యార్థుల సమావేశం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. కార్యక్రమం లో వీరు మాట్లాడుతూ విద్యార్థులు జీవితాలలో ఉన్నత స్థానాన్ని ఎంపిక చేసుకునే దశ డిగ్రీ దశని ఈ డిగ్రీ కోర్స్ పూర్తయ్యే సరికి ప్రతి ఒక్క విద్యార్థి జీవితాలలో స్థిర పడే విధంగా సిద్ధంగా ఉండాలని, కళాశాల లో ఉన్నటువంటి ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి, స్పోర్ట్స్ వంటి వాటిలలో పాల్గొని శారీరకంగా, మానసికంగా శక్తివంతగా ఉండాలని, ఏదైనా అర్థం కాక పోతే అధ్యాపకులని అడిగి తెలుసుకుంటూ చక్కని లైబ్రరీని వినియోగించుకుని అభివృద్ధిపదంలో ముందుకు వెళ్లాలని చెప్పారు. అదేవిధంగా మొబైల్, ఇంటర్నెట్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా మాయలో పడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, ఇంటర్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్, మేజర్ పి కుమార్ రాజా,డాక్టర్ జె వి సుధీర్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ అవగాహన కార్యక్రమం



**విజయవాడ సెంట్రల్,నవంబర్ 6 (వార్తాప్రభ) :** విజయవాడ అట్కిన్సన్ సీనియర్ సెకండరీ స్కూల్ మరియు వన్ ఎర్త్ – వన్ లైఫ్ టెర్రస్ గార్డెన్ గ్రూప్ సంయుక్తంగా పర్యావరణ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ రజిత , వన్ ఎర్త్ – వన్ లైఫ్ అడ్మిన్ లీలా కుమారి ఏలూరి , ఉపాధ్యాయులు, వన్ ఎర్త్ – వన్ లైఫ్ టీం సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో పర్యావరణంపై ప్రేమను, మొక్కల పట్ల మమకారాన్ని పెంపొందించడం. సీడ్ బాల్ తయారీ మరియు మొక్కల నాటడం వంటి కార్యకలాపాల ద్వారా పచ్చదనాన్ని ప్రోత్సహించే సందేశాన్ని అందించారు. "ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది" అనే నినాదంతో కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా సాగింది. లీలా కుమారి ఏలూరి మాట్లాడుతూ "ఈ రోజు మనం నాటే ప్రతి చిన్న విత్తనం రేపటి జీవితానికి ఆశాకిరణం అవుతుందన్నారు. మొక్క నాటడం అంటే ఒక పనికాదు ం అది ఒక జీవాన్ని సృష్టించడం. మనందరం కలిసి ఈ భూమిని మరింత పచ్చగా, శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలి. మన చేతుల్లోనే ప్రకృతికి భవిష్యత్తు ఉంది" అని తెలిపారు. ప్రిన్సిపాల్ సిస్టర్ రజిత మాట్లాడుతూ "ప్రకృతి మనకు ఇచ్చిన వరం. మనం దాన్ని కాపాడితేనే భవిష్యత్ తరాలకు జీవం ఉంటుంది. పిల్లల్లో పర్యావం-ణంపై ప్రేమను నాటితే, వారు రేపటి ప్రకృతి సంరక్షకులు అవుతారు. మొక్కలు మనకు ఆక్సిజన్ ఇస్తాయి, కాబట్టి వాటిని రక్షించడం మనందరి బాధ్యత" అని ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అట్కిన్సన్ స్కూల్ యాజమాన్యం, బయాలజీ టీచర్ వివేకానంద, మద్దిరాల కమలాకరరావు, విద్యా బృందం, అలాగే వన్ ఎర్త్ – వన్ లైఫ్ టీం సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు సీడ్ బాల్స్ తయారు చేసి, పచ్చదనం పట్ల తమ ప్రేమను వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు పర్యావరణ అవగాహన కలిగించడంలో ఒక స్ఫూర్తిదాయకమైన దశగా నిలుస్తాయి.

# ప్రత్యేక సమగ్ర సవరణకు సిద్ధంకండి

- ఓటర్ల జాబితా ఎస్ఐఆర్‌పై పూర్తిస్థాయి అవగాహన ముఖ్యం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ సమ్మరీ రివిజన్-ఎస్ఐఆర్) ప్రక్రియపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) వివేక్ యాదవ్.. వెలగపూడి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని కీలక సెక్షన్లు, ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రాధాన్యత, గత ఎస్ఐఆర్ (2002), సమగ్ర సవరణ ప్రక్రియలో భాగస్వామ్య పక్షాలు, బూత్ లెవెల్ అధికారి (బీఎల్‌వో), బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ), ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు తదితరుల పాత్ర, ఎన్యూమరేషన్ ఫారాలు (ఈఎఫ్), ఇంటింటి సందర్శన, పరిశీలన తదితర అంశాలతో పాటు రాజకీయ పార్టీల భాగస్వామ్యం గురించి సీఈవో వివేక్ యాదవ్ వివరించారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులతో మాట్లాడుతూ సన్నద్ధతలో భాగంగా ఎస్ఐఆర్ ప్రక్రియలోని ముఖ్య దశలపై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ అవగాహన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతానికి దోహదం చేస్తుందని పేర్కొన్నారు. వివిధ ఫారాల పరిష్కారం, ఎపిక్ కార్డుల జారీ తదితరాలపైనా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో సమీక్షించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ పి.సలీమ్, డిప్యూటీ తహసీల్దార్ ఎ.గోపాలర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో సీఎం సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారు

- ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయాల పేరు మార్చుతున్నాం, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పేరు పెట్టబోతున్నాం

**అమరావతి/ వెలగపూడి సచివాలయం, నవంబర్ 6 (వార్తాప్రభ) :** గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, గ్రామ, వార్డు సచివాలయముల మరియు వాలంటీర్ల శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ...... ప్రజల వద్దకే పాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే. గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా, వ్యవస్థపై పర్యవేక్షణ లేకుండా సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారు చేసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కనీసం జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించాం. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో మూడు అంచల వ్యవస్థను తీసుకొస్తున్నాం. సచివాలయ ఉద్యోగుల అభ్యర్థన మేరకు యూనిఫామ్ నిబంధన తొలగించాం. ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పేరు మార్చుతున్నామని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పేరు పెట్టబోతున్నామని మంత్రి డా.డోలా బాల వీరాంజ నేయస్వామి తెలిపారు.

# డీఎంఈని మర్యాద పూర్వకంగా కలిసిన జిజిహెచ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ

## -ఆసుపత్రి అభివృద్ధి, సిబ్బంది బలోపేతం అంశాలపై చర్చ



**విజయవాడ/రాజమహేంద్రవరం,నవంబర్ 6 (వార్తాప్రభ) :** తూర్పు గోదావరి జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (జిజిహెచ్) ఇంచార్జి సూపరింటెండెంట్ డా. పి.వి.వి. సత్యనారాయణ గురువారం విజయ-ువాడలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) కార్యాలయంలో డీఎంఈ డా.జి.రఘు నందన రావుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి,వైద్య సిబ్బంది బలోపేతం, ఆధునిక పరికరాల అందుబాటు,మౌలిక సదు-పాయాల మెరుగుదల వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఆసుపత్రిలో సేవల నాణ్యతను మరింత పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సూపరింటెండెంట్ సమగ్ర వివరాలు సమర్పించారు.తూర్పు గోదావరి జిల్లా జిజిహెచ్ ఇంచార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా డీఎంఈ వారిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు డా. పి.వి.వి.సత్యనారాయణ తెలియ చేశారు.

# లోఓల్టేజ్ సమస్య ఎక్కడైనా ఉంటే తక్షణమే పరిష్కరించాలి

## -ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లా రెడ్డి



**విజయవాడ,నవంబర్ 6 (వార్తాప్రభ) :** స్థానిక పీడబ్ల్యూడి గ్రౌండ్స్ వద్ద గల ఏపీసీపీడీసిఎల్ సర్కిల్ ఆఫీస్ సీఎండీ పి. పుల్లా రెడ్డి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్ఈ లు, ఈఈ లతో పీఎం సూర్య ఘ-ర్, రెవెన్యూ కలెక్షన్స్, సైక్లోన్ డ్యామేజెస్, ఆర్డీఎస్ఎస్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ పి. పుల్లా రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ వసూళ్లను నూరు శాతం సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ ఎక్కడైనా లోఓల్టేజ్ సమస్య ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా పీఎం సూర్య ఘర్ పథకానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీపై అవగాహన కల్పించి, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేక ఆదేశాలు ఇవ్వటం జరిగింది. సమీక్ష సమావేశం లో ఏపీసీపీడీసిఎల్ డైరెక్టర్లు మురళీ కృష్ణ యాదవ్, టీ వి ఎస్ ఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు, సి. జి. ఎమ్ లు పాల్గొన్నారు.

# జీతాలందక గురువుల ఆకలి కేకలు...

## -జిల్లా డైట్‌లో గురువుల అవస్థలను పట్టించుకోని ప్రభుత్వం...





**గుడ్లవల్లేరు,నవంబర్ 6 (వార్తాప్రభ) :** మండలంలోని అంగలూరు జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణా సంస్థ(డైట్)లో పని చేసి జీతాలు తీసుకోవలసిన ప్రిన్సిపాల్ వేరే జిల్లాలో డీఈఓగా విధులు నిర్వహించటంతో ఇక్కడి డైట్ సమస్యలకు నెలవుగా మారింది. ముఖ్యంగా డైట్‌లో అధ్యాపకులకు ప్రతి నెలా జీతాలందక అధ్యాపకుల కుటుంబాలు ఆకలి కేకలు పెడుతున్నా ఈ ప్రభుత్వంలో పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ కింద డైట్‌లలో పని చేసేవారికి జీతాల్లో 60శాతం కేంద్ర ప్రభుత్వం, 40శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాల కింద ఇస్తున్నారు. కాని ఆ జీతాల ఫైళ్లపై సంతకాలు చేయవలసిన ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ సలీమ్ భాషా మాత్రం డాక్టర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో డీఈఓగా పని చేస్తున్నారని బాధిత అధ్యాపకులు, కార్యాలయ సిబ్బందిలో కొందరు ఆరోపిస్తున్నారు. వందలాది కిలోమీటర్ల దూరంలో వేరే జిల్లాలో పని చేస్తున్న ఆయన ఇక్కడ జీతం...అక్కడ విధులు అన్న చందంగా...ఉందంటున్నారు. దీనితో అధ్యాపకులు, ఇతర సిబ్బందికి జీతాలు అందక ఆవేదనకు గురవుతున్నారు. డైట్‌లో ప్రతి ఉద్యోగి తమవంతుగా చందాలు వేసుకుని ఆ ఖర్చులతో ఆయనతో జీతాల ఫైళ్లపై సంతకాల కోసమని వెళ్తే ఆశాభంగం ఎదురవుతూనే వస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తీరా ఆయన ఫైళ్లపై సంతకం చేయాలనే సమయానికి థంబ్ పడక టెక్నికల్ సమస్య రావటంతో జీతాలు అందక ఇబ్బందులకు గురవుతున్నారు. నెల నెలా ఈఎంఐలు చెల్లించవలసిన ఉద్యోగులు కూడా ఈ బాధితుల్లో ఉన్నారు. ప్రతి నెలా ఈఎంఐలు చెల్లించక పోవటంతో సిబిల్ పడిపోతుందని కొందరు బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా తమ డైట్‌లో పర్మినెంట్ ప్రిన్సిపాల్‌ను నియమించాలని స్థానికులు కోరుతున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188